## పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ

## నోటిఫికేషన్

## న్యూఢిల్లీ, 8, ఏప్రిల్, 2016

S.O.1357(E)– భారత ప్రభుత్వ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ ప్రచురించిన ఘనపదార్థ వ్యర్థాల యాజమాన్య నిబంధనలు, 2015 ముసాయిదా జి.ఎస్.ఆర్. 451(ఇ), భారతగెజిట్ భాగం2, సెక్షన్3, తేదీ 3, జూన్,2015 సబ్సెక్షన్(1) ద్వారా అదేరోజు సదరు ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం నిబంధనలు, 2015 ని, మున్సిపల్ ఘనపదార్థవ్యర్థాల(యాజమాన్యం, నిర్వహణ) నిబంధనలు, 2000 సూపర్ సెషన్‌గా ప్రకటిస్తూ ,ఆ నోటిఫికేషన్ పై అభ్యంతరాలు, సూచనలు (ఏవైనా ఉంటే) ప్రభావితులయిన వ్యక్తుల నుంచి నోటిఫికేషన్ ప్రచురితమయిన తేదీ నుంచి అరవై రోజులలోగా ఆహ్వానించడమైనది.

పేర్కొన్న గెజిట్ కాపీలు 3, జూన్, 2015న ప్రజలకు అందుబాటులో ఉంచడమైనది.

పరిమితకాలంలో అందుకున్న సూచనలు, అభ్యంతరాలు కేంద్ర ప్రభుత్వం లెక్కలోకి తీసుకున్నది.

ఇప్పుడు, పర్యావరణ(సంరక్షణ)శాఖ 1986(1986లోని 29) సెక్షన్లు 3,6,25 ప్రకారం, మున్సిపల్ భారీవ్యర్థాల (యాజమాన్యం, నిర్వహణ) నిబంధనలు, 2000 సూపర్‌సెషన్ క్రింద అధికారాలు కల్పించడబడినందువల్ల, కేంద్ర ప్రభుత్వం యిందుమూలంగా ఘనపదార్థ వ్యర్థాల యాజమాన్యానికి సంబంధించి సూపర్ సెషన్ ముందు జరిగిన, జరపకుండా వదిలేసిన పనులు మినహాయించి ఈ క్రింది నిబంధనలు ఏర్పరచింది. అవి: –

1. **సంక్షిప్తనామం , ఆరంభం:**
    1. నిబంధనల్ని ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య నిబంధనలు, 2016 అనిపిలవవచ్చు
    2. అధికారిక గెజిట్‌లో ప్రచురితమైన తేదీ నుంచి ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయి.
2. **ఎక్కడ వర్తిస్తాయి (అప్లికేషన్):** ప్రతి పట్టణంలోని స్థానికసంస్థలకు, పట్టణంగా విస్తరించిన జనావాసాలకు,భారత రిజిస్ట్రార్ జనరల్, సెన్సస్ కమిషనర్ ప్రకటించిన సెన్సస్ పట్టణాలకు, గుర్తింపు పొందిన ప్రాంతాలకు, గుర్తింపు పొందిన పారిశ్రామికవాడలకు, భారతీయ రైల్వేస్, విమానాశ్రయాలు,రేవులు, మత మరియు చారిత్రక ప్రాధాన్యతల క్రింద ఉన్న ప్రాంతాలకు, రాష్ట్ర, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల క్రింద ఉన్న ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. అపుడపుడూ సమయానుకూలంగా ప్రభుత్వం నిర్ధారించే ప్రతి గృహ, సంస్థాపర, వాణిజ్యపర ఘనపదార్థవ్యర్థాలు ఉత్పాదన చేసే సంస్థలకు వర్తిస్తాయి.పారిశ్రామిక వ్యర్థాలు, ప్రమాదకర వ్యర్థాలు, ప్రమాదకర రసాయనాలు, బయోమెడికల్ వ్యర్థాలు, ఇ–వ్యర్థాలు , యాసిడ్ బ్యాటరీలు, మరియు రేడియో యాక్టివ్ వ్యర్థాలున్న ప్రాంతాల వంటి, పర్యావరణ(సంరక్షణ)చట్టం 1986 క్రింద ఏర్పరచిన నిబంధనల క్రిందకు వచ్చే వాటిని మినహాయించి, అన్నిటికీ ఈ నిబంధనలు అమలవుతాయి.

**3. నిర్వచనాలు:** (1)ఈ నిబంధనలకు,సందర్భం మరోలా కాకపోతే, అర్థాలు ఇవి ;

1. **ఏరోబిక్ కంపోస్టింగ్**– అంటే, ఆక్సిజన్‌తో కలిసి ఆర్గానిక్ పదార్థం మైక్రోబియల్ డీకంపోజిషన్‌కు లోనయ్యే నియంత్రిత ప్రక్రియ.
2. **ఎనరోబిక్ డైజెషన్** – అంటే, ఆక్సిజెన్ లేకుండా సేంద్రియ పదార్థం మైక్రోబియల్ డీకంపోజిషన్‌కు లోనయ్యే నియంత్రిత ప్రక్రియ.
3. **ఆథరైజేషన్** – రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీ ఏదయినా సరే, ఘనపదార్థ వ్యర్థాల ప్రాసెసింగ్, తొలగింపులకు బాధ్యత వహిస్తున్న, ఆ వసతులు కలిగిన ఆపరేటర్‌కి, పట్టణ ప్రాంతీయ అధికారికి, లేదా ఏ యితర ఏజెన్సీకయినా యివ్వబడే అనుమతి .
4. **బయోడిగ్రేడబుల్ వ్యర్థం** – అంటే, సూక్ష్మజీవుల వల్ల సరళస్థిర సమ్మేళనాలుగా పతనమయ్యే ఆర్గానిక్ పదార్థం.

5. **బయో మిథేనేషన్** – అంటే, మిథేన్ అత్యధికంగా ఉండే బయోగ్యాస్ ఉత్పత్తికి మైక్రోబియోల్ చర్య ద్వారా ఆర్గానిక్ పదార్థాన్ని ఎంజైమేటిక్ డీకంపోజిషన్‌కి గురి చేయడం.
6. **బ్రాండ్ ఓనర్** – అంటే, రిజిస్టర్ అయిన బ్రాండ్ లేబుల్ క్రింద ఏ వస్తువునయినా అమ్మే కంపెనీ లేదా వ్యక్తి.
7. **బఫర్ జోన్** – అంటే, 5 టిపిడిల మించి భారీవ్యర్థాల ప్రాసెసింగ్ మరియు విరగడ కేంద్రం చుట్టూ ఎలాంటి మెరుగుదలకు వీలులేని ప్రాంతం. విరగడ కేంద్రం కోసం కేటాయించిన మొత్తం స్థలం పరిధిలో ఉంటుంది.
8. **భారీ మొత్తాల్లో వ్యర్థాలు ఉత్పత్తి చేసే వారు** – అంటే, కేంద్రప్రభుత్వ శాఖలు లేదా దాని సంబంధిత శాఖలు, రాష్ట్ర ప్రభుత్వశాఖలు, సంబంధిత శాఖలు, ప్రాంతీయ సంస్థలు, పబ్లిక్‌సెక్టార్ క్రింద పనిచేసే సంస్థలు లేదా ప్రైవేటు కంపెనీలు, ఆస్పత్రులు, కళాశాలలు, యూనివర్సిటీలు, ఇతర విద్యాసంస్థలు, హాస్టళ్లు, హోటళ్లు, వాణిజ్యసంస్థలు, మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, స్టేడియాలు, యితర క్రీడాప్రాంగణాలకు చెందినభవనాలు మరియు రోజుకి 100 కిలోలకి పైగా వ్యర్థాలను కల్పించేవన్నీ ఈ కోవకు చెందుతాయి.
9. **బై-లాస్**– అంటే.. నోటిఫైచేసిన ప్రాంతీయసంస్థ, సెన్సెస్‌పట్టణం, మరియు నోటిఫై అయిన టౌన్‌షిప్‌లు వాటి అధికారిక ప్రాంతాల్లో ఈ నిబంధనల అమలుకు వీలుకల్పించే రెగ్యులేటరీ ప్రణాళిక.
10. **సెన్సెస్ టౌన్**– అంటే. భారత ప్రభుత్వం రిజిస్ట్రార్ జనరల్ మరియు సెన్సెస్ కమిషనర్ పేర్కొన్న పట్టణప్రాంతాలు.
11. **దహనశీల వ్యర్థాలు**– అంటే.. 1500 కిలోక్యాలరీస్/కేజీ మించిన క్యాలోరిఫిక్ విలువ గలిగిన బయోడిగ్రేడ్‌కాని, రీసైకిల్‌కాని, తిరిగి ఉపయోగపడని, ప్రమాదకరంకాని భారీ వ్యర్థం; ప్లాస్టిక్, చెక్క, పల్ప్ మొదలైనటువంటి క్లోరినేటెడ్ పదార్థాలు మినహా.
12. **కంపోస్టింగ్** – అంటే.. సేంద్రీయ పదార్థం, సూక్ష్మజీవుల వల్ల డికంపోజిషన్ కు లోనయ్యే నియంత్రిత ప్రక్రియ.
13. **కాంట్రాక్టర్** – అంటే.. సేవలు అందించే అథారిటీకి కార్మికులను లేదా వస్తుపరికరాలను సరఫరా చేయడం లేదా స్వయంగా సహాయపడేవారు.
14. **కో-ప్రాసెసింగ్** – అంటే.. పరిశ్రమల ప్రాసెసింగ్‌లో శిలాజఇంధనం, సహజ మినరల్ వనరులు, లేదా ఇంధనశక్తికి బదులుగా లేదా వీటికి కలిపి ఇంధనంగా ఉపయోగించే 1500 కెసిఎఎల్/కేజి మించిన కలోరిఫిక్ విలువ గలిగిన బయోడీగ్రేడబుల్ కాని మరియు రీసైక్లింగ్‌కాని ఘన వ్యర్థాలు.
15. **వికేంద్రీకృత ప్రాసెసింగ్** – అంటే.. బయోడిగ్రేడబుల్ వ్యర్థాన్ని గరిష్ట స్థాయిలో ప్రాసెస్ చేయడానికి,రవాణా దూరం తగ్గించడానికి వ్యర్థాల ఉత్పత్తి స్థానాలకు సమీపంలో ప్రాసెసింగ్, విరగడ కేంద్రాలను స్థాపించడం.
16. **విరగడ/నిర్మూలన(డిస్పోజల్)** – అంటే.. ప్రాసెసింగ్ ఘనపదార్థ వ్యర్థాన్ని సురక్షితంగా తొలగించడం లేదా విరగడ చేసుకోవడం ; భూగర్భ జలాలు, నీటితావులు, పరిసరాలగాలి కాలుష్యం కాకుండా, పక్షులు, జంతువులను ఆకట్టుకోకుండా షెడ్యూల్ 1లో సూచించిన మేరకు వీధుల్లో, నేలమీద, డ్రెయిన్‌లోపల వ్యర్థాలుపారకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం.
17. **గృహ సంబంధ ప్రమాదకర వ్యర్థాలు**– అంటే.. పెయింట్ డబ్బాలు, పెస్టిసైడ్‌డబ్బాలు, సిఎఫ్ఎల్ బల్బులు, ట్యూబ్‌లైట్లు, ఉపయోగ కాలపరిమితి దాటిన మందులు, విరిగిపోయిన థర్మోమీటర్లు, ఉపయోగించిన బ్యాటరీలు, మరియు సిరెంజ్‌లు మొదలైన నివాసాల స్థాయిలో వచ్చే వ్యర్థాలు.
18. **ఇంటింటి సేకరణ**– అంటే.. నివాసాలు, దుకాణాలు, వాణిజ్యసంస్థలు, కార్యాలయాలు, సంస్థల వద్ద,యితర నివాస ప్రాంతాలు కాని ప్రాంగణాలవద్ద సేకరించే భారీ వ్యర్థాలు, లేదా హౌసింగ్ సొసైటీ, మల్టీస్టోర్ భవనాలు లేదా అపార్ట్‌మెంట్‌లు, పెద్ద నివాసాలు, వాణిజ్య సంస్థల కాంప్లెక్స్ లేదా ప్రాంగణాల బయట గేటువద్ద లేదా గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి సేకరించే భారీ వ్యర్థాలు.
19. **పొడి చెత్త (డ్రై వేస్ట్)** – అంటే..బయోడిగ్రేడబుల్ వ్యర్థాలు కాని, వీధులు చిమ్మిన చెత్త ,రీసైకిల్‌కి వీలయ్యేవి, రీసైకిల్‌కి విలుకాని వ్యర్థాలతో సహా – దహనశీల వ్యర్థాలు, శానిటరీ నాప్కిన్‌లు, డైపర్స్ మొదలైనవి.
20. **డంప్ స్థలాలు** – అంటే.. శానిటరీ నేలపూడిక నిబంధనలు పాటించకుండానే స్థానిక సంస్థ ఘనపదార్థవ్యర్థాలను కుప్పగా

వేసే స్థలం.

21. **ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ బాధ్యత** – అంటే.. ప్యాకేజ్ చేసే వస్తువులు – ముఖ్యంగా ప్లాస్టిక్, టిన్, గాజు మరియు కొర్రిగేటుడ్ పెట్టెలు, పర్యావరణపరంగా వాటి కాలపరిమితి అయ్యేవరకూ తయారీ దారు జాగ్రత్తపడాల్సిన వస్తు పరికరాలు.

22. **కేంద్రం వసతి** – అంటే.. భారీవ్యర్థాల ప్రాసెసింగ్ యాజమాన్యం అంటే విడదీయడం,రికవరీ, నిల్వచేయడం, సేకరణ, రీసైక్లింగ్, ట్రీట్‌మెంట్ లేదా సురక్షితంగా తొలగించడంవంటివి చేపట్టడానికి ఉపయోగించే సురక్షిత స్థలం.

23. **జరిమానా** – అంటే.. వ్యర్థాలు కల్పించేవారు లేదా వ్యర్థాల ప్రాసెసింగ్ మరియు తొలగించే కేంద్రాలపై, భద్రతలకు సంబంధించిన నిబంధనలు ముఖ్యంగా ఈ బై–లాస్‌లో పేర్కొన్న నినబంధనలు అనుసరించని సందర్భాల్లో వారిపై విధించే జరిమానా.

24. **ఫారమ్**– అంటే.. ఈ నిబంధనలకు అనుబంధంగా ఉన్న నమూనా పత్రం.

25. **హ్యాండ్లింగ్ నియంత్రణ**– అంటే.. చెత్తను విడదీయడం, వస్తుసామగ్రి రికవరీ, సేకరణ, సెకండరీ నిల్వ, ఏరివేత, కట్టలు కట్టడం, క్రషింగ్, లోడ్‌చేయడం, అన్‌లోడ్‌చేయడం, రవాణా, ప్రాసెసింగ్ మరియు ఘనపదార్థవ్యర్థాల తొలగింపు మొదలైన కార్యకలాపాలు.

26. **జడ పదార్థాలు** – అంటే..బయోడిగ్రేడబుల్, రీసైకిలబుల్ కాని వ్యర్థాలు లేదా దహనం కాని సామగ్రి–వీధులు చిమ్మటం, లేదా దుమ్ము, నేలమీద ఉన్న డ్రైనేజ్ మూతల తొలగింపు ద్వారా ఏర్పడే వ్యర్థాలు.

27. **ఇన్‌సినిరేషన్** – అంటే...మంటపెట్టడం లేదా దహనక్రియ ద్వారా అధిక ఉష్ణం వద వ్యర్థాలను కాల్చిబూడిద చేయడం.

28. **అనియత వ్యర్థాల సేకర్తలు** – అంటే.. రీసైకిల్ చేయగలవస్తు సామగ్రిని విడదీయడం, అమ్మడం, కొనుగోలు చేసే వ్యక్తులు, సంస్థలు కూడా ఇందులోకి వస్తారు.

29. **కలుషిత ద్రావణి (లీ చట్)**– అంటే.. ఘనపదార్థవ్యర్థాల నుంచీ పారే ద్రవాలు, వాటితోపాటు కరిగివున్న మలినాలు కూడా చొచ్చుకుపోతాయి.

30. **స్థానిక సంస్థ** – ఈ నిబంధనల అవసరం మేరకు స్థానిక సంస్థ అంటే మున్సిపల్ కార్పొరేషన్, నగర నిగమ్, మున్సిపల్ కౌన్సిల్, నగరపాలిక, నగర పాలికాపరిషత్, మున్సిపల్ బోర్డ్, నగర పంచాయితీ, మరియు పట్టణ పంచాయితీ, సెన్సెస్ పట్టణం, నోటిఫై అయిన ప్రాంతాలు,పారిశ్రామికవాడలు భారతదేశంలో పలు రాష్ట్రాల్లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏ పేరుతో ఉన్నవయినా సరే ఇందులోకి వస్తాయి.

31. **వస్తువుల రికవరీ వసతి(ఎంఆర్ఎఫ్)**– అంటే.. కంపోస్టబుల్ కాని ఘనపదార్థ వ్యర్థాలను తాత్కాలికంగా నిల్వచేయగల స్థానికసంస్థలు, లేదా నిబంధన 2లో పేర్కొన్న యితర వ్యవస్థలు లేదా అధికారిక అసంప్రదాయ రంగంలో ఉన్న చెత్త ఏరేవారు, పోగేసే వ్యర్థాలను విడదీయడం, రీసైకిల్‌కి వీలయ్యేవాటిని రికవరీ చేయడానికి వసతులు కల్పించే అధికారిక వ్యక్తులు, లేదా ఏ యితర సంస్థలు లేదా నిబంధన 2 లో పేర్కొన్న వ్యర్థాన్ని ప్రాసెసింగ్ లేదా తొలగించడానికి, సిద్ధపరచడానికి ముందు కార్మికవర్గాన్ని పనిలోకి పట్టిన స్థానిక సంస్థ లేదా వ్యక్తి స్థాపించే వసతి.

32. **బయోడిగ్రేడబుల్ కాని వ్యర్థం**– అంటే. మైక్రోఆర్గానిజమ్స్‌వల్ల స్థిరమైన కాంపౌండ్స్‌గా డిగ్రేడ్‌కాని ఏదయినా వ్యర్థం.

33. **ఆపరేటర్ వసతి నిర్వాహకుడు**– అంటే.. స్థానిక సంస్థల లేదా స్థానిక సంస్థ ఏర్పాటు చేసిన ఏ యితర ఏజెన్సీ అయినా కలిగి, ఘన వ్యర్థాన్ని నిర్వహించే వసతి కలిగిన వ్యక్తి లేదా సంస్థ.

34. **ప్రాథమిక సేకరణ**– అంటే.. నివాసాలు, దుకాణాలు, కార్యాలయాలు మరియు ఏ యితర నివాసప్రాంగణాలు కాని స్థలాలనుంచి భారీ వ్యర్థాల సేకరణ, ఎత్తివేయడం లేదా పారేయడం.

35. **ప్రాసెసింగ్** – అంటే.. విడదీసిన ఘనపదార్థ వ్యర్థాల పునరుపయోగానికి, రీసైక్లింగ్ లేదా కొత్త ఉత్పత్తులుగా మార్చేందుకు చేపట్టే శాస్త్రీయపరమైన ప్రాసెసింగ్.

36. **రీసైక్లింగ్**– అంటే.. బయోడిగ్రేడబుల్ కాని ఘన వ్యర్థాన్ని కొత్త పదార్థంగా లేదా వస్తువుగా మార్చడం. ఆ కొత్త పదార్థం

మొదటి మౌలిక పదార్థానికి సమానమైనది కావచ్చు, కాకపోవచ్చు.

37. **పునర్నిర్మాణం–** అంటే.. పాతనివాస లేదా వాణిజ్యభవనం స్థానంలో కొత్త భవనాన్ని పునర్నిర్మించడం,అక్కడి ఇతర మౌలిక సదుపాయాలు శిథిలాలుగా ఉన్నచోట కొత్త నిర్మాణం చేపట్టడం.

38. **వ్యర్థాల నుంచి తీసిన ఫ్యూయెల్ (ఆర్‌డిఎఫ్)** – అంటే..ఘనపదార్థవ్యర్థానికి చెందిన కంబస్టబుల్ వ్యర్థభాగాలైన ప్లాస్టిక్, చెక్క, పల్ప్ వంటి వ్యర్థాలు లేక ఆర్గానిక్ వ్యర్థం క్లోరినేటెడ్ మెటీరియల్ కానివి, ఎండబెట్టం, దులపడం, డిహైడ్రేటింగ్ ద్వారా ఉత్పత్తయ్యే పలుకులు లేదా ఫ్లఫ్ రూపంలో ఉన్నవి మరియు భారీ వ్యర్థాల కంపాక్ట్.

39. **మిగిలిన ఘనపదార్థవ్యర్థం–** అంటే.. భారీ వ్యర్థాల ప్రాసిసింగ్ వసతుల నుంచి వ్యర్థాలు, తిరస్కరించిబడినవి, రీసైక్లింగ్‌కి లేదా మరింత ప్రాసిసింగ్‌కి వీలుకాని వ్యర్థాలు.

40. **పారిశుద్ధ్య నేలపూడిక–** అంటే..మిగిలిన ఘనపదార్థవ్యర్థాలను–భూగర్భ,ఉపరితల జలాలు కలుషితమవకుండా, కనిపించని దుమ్ము ధూళి, గాలితో చేరే ధూళి, దుర్వాసన, అగ్నిప్రమాదం, జంతువులు, పక్షులు, కీటకాలు, ఎలుకలు, గ్రీన్‌హౌస్ గ్యాస్ విడుదల, నిరంతర ఆర్గానిక్ కాలుష్యాల విడుదల వల్ల పగుళ్లువల్ల కలిగే కాలుష్యం బారిన పడకుండా రక్షణ జాగ్రత్తలు తీసుకున్న వసతుల్లో ,చివరగా విరగడ చేయడం.

41. **శానిటరీ వ్యర్థాలు–** అంటే.. వాడిన దయాపర్లు, శానిటరీ టవల్స్ లేదా నేప్కిన్స్, టాంపర్లు, కండోమ్‌లు, ఇన్‌కాంటినెన్స్‌షీట్స్ మరియు ఇలాంటి ఇతర మలినాలతో కూడని వ్యర్థాలు.

42. **షెడ్యూల్–** అంటే.. ఈ నిబంధనలకు అనుబంధమయిన షెడ్యూల్.

43. **రెండవశ్రేణి నిల్వ–** అంటే.. ప్రాసిసింగ్ లేదా విరగడ స్థలాలకు తరలించే ముందర వ్యర్థాలను,రెండవశ్రేణి నిల్వలు లేదా ఎంఆర్‌ఎఫ్‌లు లేదా బిన్స్‌ల్లో సేకరించిన ఘన వ్యర్థాలను తాత్కాలికంగా ఉంచే కంటైన్మెంట్.

44. **వేర్పాటు (సెగ్రిగేషన్)–** అంటే.. ఘనపదార్థభారీవ్యర్థాల నిల్వల నుంచి వ్యవసాయ మరియు డైరీ వ్యర్థాలతో కూడిన బయో డిగ్రేడబుల్ వ్యర్థాలు, అలాగే రీసైక్లింగ్‌కి వీలయిన వ్యర్థాలు, రీసైక్లింగ్‌కి వీలుకాని జడ వ్యర్థాలు, గృహాల్లోని ప్రమాదకరవ్యర్థాలు మరియు నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను ఏరివేసి, ప్రత్యేకంగా నిల్వచేయడం.

45. **సేవలందించేవారు–** అంటే.. నీరు, సీవరేజ్, విద్యుత్తు, టెలిఫోన్, రోడ్లు, డ్రైనేజ్ మొదలైన ప్రజోపయోగసేవలు అందించే అధికారులు.

46. **ఘనపదార్థవ్యర్థం–** అంటే..భారీ మరియు ఒకమోస్తరు భారీ గృహవ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, వాణిజ్యవ్యర్థాలు, సంస్థలు, క్యాటరింగ్ మరియు మార్కెట్ వ్యర్థాలు, యితర నివాసప్రాంతాలకు చెందిన వ్యర్థాలు, వీధులు చిమ్మిన వ్యర్థాలు, సిల్ట్ తొలగింపు లేదా నేలమీదున్న డ్రేనేజ్ నుంచి సేకరించినవి, తోటల వ్యర్థాలు, వ్యవసాయ మరియు డయిరీ వ్యర్థాలు, ట్రీట్‌చేయబడిన బయో మెడికల్ వ్యర్థాలు,(పారిశ్రామిక వ్యర్థాలు, ఇ–వ్యర్థాలు, బయోమెడికల్ వ్యర్థాలు, బ్యాటరీ వ్యర్థాలు, రేడియో యాక్టివ్ వ్యర్థాలు తదితర ప్రాంతీయ అధికారులు మరియు నిబంధన2 క్రింద పేర్కొన్న యితర క్యాటగిరీల క్రిందకి వచ్చే వ్యర్థాలు మినహా).

47. **వేర్వేరుగా కుప్పనూర్చడం (సార్టింగ్)–** అంటే.. పేపర్, ప్లాస్టిక్, కార్డ్‌బోర్డ్‌లు, మెటల్, గాజు మొదలైన రీసైక్లింగ్‌కి వీలయ్యే వ్యర్థాలను, పలు రకాల వ్యర్థాలతో కలిసి ఉన్న ఇతర సేకరణాల నుంచి వేరుచేయడం.

48. **స్టెబిలైజింగ్–** అంటే.. బయోడిగ్రేడబుల్ వ్యర్థాల బయోలాజికల్ డికంపోజిషన్– దీని వల్ల ఉత్పన్నమయ్యే స్థిర పదార్థం మలిన ద్రవనాన్ని, చెడు వాసనను విడుదల చేయడం. ఇది సాగు భూమికి చాలా లనువైనది.

49. **వీధిలో అమ్మేవాడు–** అంటే.. ఏవయినా పరికరాలు, వస్తువులు, ఆహారపదార్థాలను అమ్మేవారు లేదా ప్రజలకు సేవలు అందించేవారు. వీధిలో, సందుల్లో, పాదాచారులు నడిచే ప్రాంతంలో, పేవ్‌మెంట్‌మీద, పార్కు లేదా ప్రజలు సందర్శించే, తిరిగే ప్రాంతాల్లో సేవలు అందించేవారు, తాత్కాలిక నిర్మాణాలు ఏర్పరచుకుని వస్తుసామగ్రి అమ్ముకునేవారు. అలాగే ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తిరుగుతూ అమ్ముకునేవారు. వీరిని ప్రాంతీయపరంగా వీధిలో అమ్ముకునేవారని అంటారు.

50. **టిప్పింగ్ ఫీజు–** అంటే.. ఘనపదార్థ వ్యర్థాల ప్రాసెసింగ్ వసతి లేదా నేలపూడిక వద్ద మిగిలిన ఘనపదార్థవ్యర్థాలు

తొలగించడానికి నిర్వాహకుడికి, ప్రాంతీయ అధికారులు లేదా రాష్ట్ర ప్రభుత్వం అధికారమిచ్చిన ఏ ప్రభుత్వ ఏజెన్సీఅయినా నిర్ధారించే రుసుము.

51. **ట్రాన్స్‌ఫర్ స్టేషన్**– అంటే... ఘనపదార్థ వ్యర్థాల సేకరణ ప్రాంతాల నుంచి వాటిని అందుకునే వీలు కల్పించే వసతి. పెద్ద ఎత్తున వాటిని మూతతో ఉన్న వాహనాల్లో తరలించే వ్యర్థాల ప్రాసెసింగ్ లేదా తొలగించే స్థావరం.

52. **రవాణా**– అంటే... ట్రీట్ చేసిన, సగం ట్రీట్ చేసిన లేదా అసలు ట్రీట్‌గాని ఘనపదార్థ వ్యర్థాలను జాగ్రత్తగా మూతతో కూడిన వాహనాల్లో, వాతావరణానికి ఎలాంటి విఘాతం కలిగించకుండా, చెడు వాసనలు వెదజల్లకుండా, ద్రవపదార్థాలు కారిపోకుండా జాగ్రత్తలు తీసుకుని ప్రత్యేకంగా రూపొందించిన వాహనాల్లో తరలించడం.

53. **ట్రీట్‌మెంట్**– అంటే... ఏ వ్యర్థపదార్థమయినా హానికరంగా ఉండనివిధంగానూ, పరిమాణం తగ్గించేందుకుగానూ దాన్ని సాంకేతికంగా ప్రాసెస్ చేసి దాని భౌతిక, రసాయనిక లేదా జీవలక్షణాలను వీలయినంతగా తగ్గించే ప్రక్రియ.

54. **యూజర్ ఫీ**– అంటే... ఘనపదార్థ వ్యర్థాలను సేకరించడానికి రవాణాకి, ప్రాసెసింగ్ మరియు తొలగించే సేవలు చేపట్టడానికి పూర్తిగా లేదా కొంత భాగమయినా వ్యర్థాలను కల్పించేవారిపై విధించే ఫీజు.

55. **వెర్మీ కంపోస్టింగ్**– అంటే...బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను నేలపూడికకు పూర్తిగా లేదా కొంతభాగం ఉపయోగించే కంపోస్ట్‌గా నేలపాముల సహాయంతో మార్చే ప్రక్రియ.

56. **వేస్ట్ జనరేటర్**– అంటే...వ్యర్థాలను కల్పించే వ్యక్తులు, వ్యక్తులతో కూడిన బృందం, సంస్థలు, ప్రతి ఆవాస ప్రాంగణాలు, ఆవాసంగాని రైల్వే, రక్షణ సంస్థలు మొదలైనవి.

57. **వ్యర్థల ప్రాదాన్యత క్రమం (వేస్ట్ హీరార్కీ)**– అంటే...ఘనపదార్థ వ్యర్థాలను ఉత్పత్తి కాకుండా అడ్డుకోవడం, వాటి ఉత్పత్తిని తగ్గించడం, తిరిగి ఉపయోగించడం, రీసైకిల్ చేయడం, మరియు తొలగించడానికి మొదటగా ప్రాధాన్యతనివ్వడం, నేలపూడిక వద్ద తగులబెట్టడం అనేదానికి తర్వాతి ప్రాధాన్యతనీయడం.

58. **చెత్త ఏత్తేవారు**– అంటే... వ్యర్థాలు సేకరించే స్థలంలో లేదా పడేసిన స్థలంలోగాని, వీధుల్లో, చెత్త బుట్టల్లోగాని వాటి నుంచి తిరిగి ఉపయోగానికి పనికివచ్చేవాటిని, రీసైకిల్ చేయడానికి ఉపయోగపడేవాటిని ప్రాసెసింగ్ కొరకు లేదా జీవనోపాధిగానూ ఏరే వ్యక్తి లేదా వ్యక్తుల బృందం.

(2.) ఇక్కడ ఉపయోగించిన పదాలను, భావాలను వివరించలేదు. కానీ, పర్యావరణ(రక్షణ) చట్టం, 1986, నీటి (రక్షణ, నియం త్రణ)చట్టం 1974, నీటి (కాలుష్యనియంత్రణ & రక్షణ) సెస్ చట్టం 1977, మరియు వాయు(కాలుష్య నియంత్రణ)చట్టం 1981లలో పేర్కొనదం జరిగింది.ఇవి ఆయా చట్టాల్లో వాటికి ప్రత్యేకించిన అర్థాలతోనే వాటిని చదవాలి.

4. **వ్యర్థాలు కల్పించేవారి బాధ్యతలు** – 1. వ్యర్థాలను ఉత్పత్తి చేసే ప్రతి వ్యక్తి.

ఎ. చెత్తవేసేవారు చెత్తను మూడు భాగాలుగా విడదీసి నిల్వచేయాలి.అవి బయోడిగ్రేడబుల్, బయోడిగ్రేడబుల్ కానివి, గృహసంబంధ ప్రమాదకర వ్యర్థాలు.వీటిని తగిన చెత్తబుట్టలో వేయాలి వేర్వేరుగివుంచిన వ్యర్థాల్ని అధికారికంగా చెత్త ఏరే వారికి, లేదా చెత్త సేకరించేవారికి స్థానిక అధికారులు ఆదేశించిన విధంగా, నోటిఫికేషన్ అనుసరించి ప్పటికప్పుడు అందజేయాలి.

బి. ఉపయోగించిన పారిశుధ్యవ్యర్థాల్ని అంటే దయాపర్లు, శానిటరీప్యాడ్స్ మొదలైనవి, వాటి ఉత్పత్తిదారులు ఇయ్యే కవర్లలో, బ్రాండ్ యజమానులు ఇచ్చే కవర్లలో జాగ్రత్తగా చుట్టి వాటిని ప్రత్యేకించి ఏర్పాటుచేసిన తడిలేని వ్యర్థాలు వేసే చెత్తబుట్టలో, అంటే స్థానిక అధికారులు సూచించిన డబ్బాల్లో అదేవిధంగా బయోడిగ్రేడబుల్ వ్యర్థాల్ని వేసే డబ్బాల్లోనే వేయాలి.

సి. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల్ని, అవి అతని ప్రాంగణంలోనే పోగయినపుడు వాటిని నిర్మాణం, కూల్చివేత యాజమాన్యం నిబంధనలు 2016 ప్రకారం తొలగించాలి.

డి. అతని ప్రాంగణంలో ప్రత్యేకించి ఏర్పడిన ఉద్యానవనాల వ్యర్థాలు, తోట వ్యర్థాలను ప్రత్యేకంగా నిల్వచేసి ఎప్పటికప్పుడు స్థానిక అధికారుల నిబంధనలను అనుసరించి తొలగించాలి.

2. ఎవ్వరూ తమ భారీ వ్యర్థాల్ని, చెత్తను రోడ్లమీద, ప్రజలు ఉన్నప్రాంతాల్లో, తన ప్రాంగణం బయట, సాగుతున్న నీటిలో విసిరేయడం, తగులబెట్టడం, డ్రయిన్‌లో పడేయడం చేయరాదు.
3. చెత్తను వేసేవారు భారీ వ్యర్థాల యాజమాన్యం కొరకు బై-లాస్‌లో ప్రత్యేకించిన నిబంధనలమేరకు ఫీజు చెల్లించాలి.
4. ఏ వ్యక్తి లేదా సంస్థగానీ లైసెన్స్ లేని ప్రదేశాల్లో, వంద అంతకు మించిన జనాలతో ఈవెంట్ లేదా సభలు సమావేశాలు స్థానిక అధికారుల అనుమతి లేకుండా నిర్వహించరాదు. అలాచేస్తే ఏర్పడే చెత్తను పద్ధతిప్రకారం విడదీసి చెత్తను సేకరించేవారికి లేదా ఏజెన్సీకి లేదా స్థానిక సంస్థలు పేర్కొన్నవారికి అందజేయాల్సి ఉంటుంది.
5. వీధుల్లో రోడ్లమీద వ్యాపారం చేసుకునేవారంతా తమ అమ్మకాల సమయంలో ఆహారపదార్థాల వ్యర్థాలు, పారేసే ప్లేట్లు, కప్పులు, క్యాన్స్, చుట్టకాగితాలు, కొబ్బరిచిప్పలు, వదిలేసిన ఆహారపదార్థాలు, కూరగాయాలు, పండ్లు మొదలైన వ్యర్థాలన్నీ నిల్వచేయడానికి డబ్బాలు కలిగి ఉండాలి. వాటిని లేదా ఆ వ్యర్థాల్ని సేకరించి స్థానిక సంస్థలు సూచించిన వ్యర్థాల డబ్బాలో లేదా బండ్లలో పడేయాలి.
6. అన్ని నివాససంక్షేమ మరియు మార్కెట్ అసోసియేషన్లు ఈ నిబంధనల నోటిఫికేషన్ వచ్చిన ఏడాదిలోగా స్థానిక సంస్థలతో కలిసి వ్యర్థాలను ఈ నిబంధనల్లో పేర్కొన్న విధంగా విడదీయాలి. అలా చేసిన వ్యర్థాలను విడివిడిగా సేకరించే వీలు కల్పించాలి. అధికారికంగా చెత్త ఏరే వారు లేదా సేకరించేవారికి లేదా రీసైకిల్ చేసేవారికి అందే వసతి కల్పించాలి. బయోడిగ్రేడ్ వ్యర్థాలను ఆ ప్రాంగణంలోనే వీలయినంతవరకూ బయమిథనేషన్ లేదా కంపోస్టింగ్ ద్వారా ప్రాసెస్ ట్రీట్‌మెంట్, తొలగించడం చేపట్టాలి. మిగిలిన వ్యర్థాలను స్థానిక సంస్థ ఆదేశాల అనుసరించి వ్యర్థాలు సేకరించేవారికి లేదా ఏజెన్సీకి అందజేయాలి.
7. అన్ని గేటెడ్ కమ్యూనిటీలు మరియు సంస్థలు 5000 చదరపు మీటర్ల వైశాల్యంలో ఉన్నవి, ఈ నిబంధన నోటిఫికేషన్ విడుదలయిన ఏడాదిలోగా స్థానిక సంస్థలతో కలిసి వ్యర్థాలను ఈ నిబంధనల్లో పేర్కొన్న విధంగా విడదీయాలి. అలా చేసిన వ్యర్థాలను విడివిడిగా సేకరించే వీలు కల్పించాలి. అధికారికంగా చెత్త ఏరే వారు లేదా సేకరించేవారికి లేదా రీసైకిల్ చేసేవారికి అందే వసతి కల్పించాలి. బయోడిగ్రేడ్ వ్యర్థాలు ఆ ప్రాంగణంలోనే వీలయినంతవరకూ బయో మిథనేషన్ లేదా కంపోస్టింగ్ ద్వారా ప్రాసిస్ ట్రీట్‌మెంట్ మరియు తొలగించడం చేపట్టాలి. మిగిలిన వ్యర్థాలను స్థానిక సంస్థ ఆదేశాల ననుసరించి వ్యర్థాలు సేకరించేవారికి లేదా ఏజెన్సీకి అందజేయాలి.
8. అన్ని హెూటళ్లు, మరియు రెస్టారెంట్లు ఈ నిబంధనల నోటిఫికేషన్ విడుదలయిన ఏడాదిలోగా స్థానిక సంస్థలతో కలిసి వ్యర్థాలను ఈ నిబందనల్లో పేర్కొన్న విధంగా విడదీయాలి. అలా చేసిన వ్యర్థాలను విడివిడిగా సేకరించే వీలు కల్పించాలి. అధికారికంగా చెత్త ఏరే వారు లేదా సేకరించేవారికి లేదా రీసైకిల్ చేసేవారికి అందే వసతి కల్పించాలి. బయోడిగ్రేడ్ వ్యర్థాలు ఆ ప్రాంగణంలోనే వీలయినంతవరకూ బయోమిథనేషన్ లేదా కంపోస్టింగ్ ద్వారా ప్రాసిస్ ట్రీట్‌మెంట్ మరియు తొలగించడం చేపట్టాలి. మిగిలినవ్యర్థాలను స్థానికసంస్థ ఆదేశాల ననుసరించి వ్యర్థాలు సేకరించేవారికి లేదా ఏజెన్సీకి అందజేయాలి.

**5. పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ బాధ్యతలు:**

1. దేశంలో ఈ నిబంధనలు సక్రమంగా అమలయ్యేదీ లేనిదీ పర్యవేక్షించడం పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ బాధ్యత. ఈ శాఖ కార్యదర్శి ఛైర్మన్‌గా కేంద్ర పర్యావరణ కమిటీ ఏర్పాటుచేయాలి. ఇందులో, శాఖలనుండి సంయుక్త కార్యదర్శి, లేదా సలహాదారు స్థాయికి తగ్గని అధికారులు సభ్యులుగా ఉండాలి.

   1. పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ, 2. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, 3. కెమికల్స్ మరియు ఫెర్టిలైజర్స్ శాఖ, 4. వ్యవసాయ మంత్రిత్వశాఖ, 5. కేంద్ర కాలుష్య నివారణ బోర్డు, 6. రొటేషన్ పద్ధతిలో మూడు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు మరియు కాలుష్య నియంత్రణ కమిటీలు. 7. రొటేషన్ పద్ధతిలో మూడు రాష్ట్ర ప్రభుత్వాల పట్టణాభివృద్ధి శాఖలు, 8. రొటేషన్ పద్ధతిలో రెండు రాష్ట్ర ప్రభుత్వాల గ్రామీణాభివృద్ధి శాఖలు, 9. రొటేషన్ పద్ధతిలో మూడు పట్టణ

ప్రాంతీయ సంస్థలు. 10. రొటేషన్ పద్ధతిలో రెండు సెన్సెస్ పట్టణాలు, 11. ఫిక్కీ, సిఐఐ, 12. ఈ అంశానికి చెందిన ఇద్దరు నిపుణులు.

2. కేంద్ర పర్యవేక్షన కమిటీ కనీసం సంవత్సరానికొకసారి సమావేశమై నియమ నిబంధనల అమలును సమీక్షిస్తుంది. కమిటీ మూడేళ్ల కొక సారి పునర్నియామకమవుతుంది. అవసరమనుకుంటే ఇతర నిపుణులను కమిటీ కో–ఆప్ట్ చేసుకోవచ్చు.

**6. పట్టణాభివృద్ధి శాఖ బాధ్యతలు:**

1. పట్టణాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రభుత్వాలతో, కేంద్రపాలిత ప్రాంతాల పాలకులతో ఈక్రింది విషయాలపై సహాయ సహకారాలు అందించాలి.

ఎ. మంత్రిత్వశాఖ ద్వారా బయటి ఏజెన్సీల ద్వారా ఆర్థిక సహాయం పొందుతున్న ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య ప్రాజెక్టుల పని తీరును సంవత్సరానికొకసారి కాలవ్యవధి సమీక్ష చేసి, తగిన విధానాలు చర్యలు చేపట్టడం కోసం సూచనలు, సలహాలు ఇవ్వాలి. రాష్ట్రాలు, స్థానిక సంస్థలు ఈ పని చేయాలి.

బి. ఈ నిబంధనల నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి ఆరు మాసాలలోపు భాగస్వాములతో చర్చించి వ్యర్థాలు మొదలుకుని యింధనం వరకూ అన్నిటితో సహా భారీవ్యర్థాల యాజమాన్యంపై జాతీయ విధానం, వ్యూహం రూపొందించాలి.

సి. జాతీయ ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య విధానం మరియు జాతీయ పట్టణ పారిశుద్ధ్య విధానం ఆధారంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య విధానాన్ని రూపొందించుకోవడానికి వీలు కల్పించాలి.

డి. ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యరంగంలో పురోభివృద్ధి, పరిశోధనలకు ఊతమిచ్చి ప్రయోజనకరమైన సమాచారాన్ని రాష్ట్రాలు మరియు స్థానిక సంస్థలకు అందేలా చూడాలి.

ఇ. స్థానిక సంస్థల, యితర స్టేక్‌హోల్డర్ల శక్తిసామర్థ్యాలు పెంపొందించడానికి శిక్షణ చేపట్టాలి.

ఎఫ్. రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు, స్థానిక సంస్థలు ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం విషయమై సమావేశాలు, జరిపేలా చేసి కాల ప్రణాళిక ప్రకారం లక్ష్యాలు, ప్రమాణాలు సాధించేందుకు సాంకేతిక మార్గదర్శకత్వం, ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించాలి.

**7. రసాయనాలు, ఫెర్టిలైజర్స్ మంత్రిత్వశాఖ మరియు ఫెర్టిలైజర్స్‌శాఖ బాధ్యతలు:**

1. తగిన కార్యనిర్వహణ ద్వారా ఫెర్టిలైజర్ శాఖ..

ఎ. నగర కంపోస్ట్‌పై మార్కెట్ మెరుగుపరిచే సహాయం కల్పించాలి.

బి. మార్కెట్‌లో కంపోస్ట్ అందుబాటులో ఉంచేలా కంపెనీలకు వీలుకలిగేలా ఎరువులు అమ్మే కంపెనీలు 3 నుంచి 4 బ్యాగులు : 6 నుంచి 7 బ్యాగుల కంపోస్ట్ రసాయన ఎరువుల మిశ్రమం ఉండేలా కలిపి మార్కెటింగ్ చేయడానికి ఉత్సాహపరచేలా చూడాలి.

సి. ప్రాంతీయ అధికారసంస్థలు లేదా వాటి అధికార ఏజెన్సీలు ఉత్పత్తిచేసే కంపోస్టు నాణ్యత పరీక్షించేందకు ల్యాబ్స్ ఏర్పాటు చేయాలి.

డి. వ్యవసాయభూముల్లో కంపోస్ట్ వేసే సమయంలో కంపోస్టు, రసాయన ఫెర్టిలైజర్లు సమపాళ్లలో వేసేటట్లు మరియు నాణ్యమైన కంపోస్టును ఉపయోగించేట్లు తగిన సూచనలు, మార్గదర్శకాలు జారీచేయాలి.

**8. భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ బాధ్యతలు ;**

సరైన యంత్రాంగం ద్వారా వ్యవసాయ మంత్రిత్వ శాఖ...

ఎ. కంపోస్టు తయారీకి, అమ్మకానికి ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ లో వెసులు బాటు కల్పిచాలి.

బి. వ్యవసాయ భూమిలో కంపోస్టు వాడకాన్ని ప్రోత్సహించాలి, అందుకు తగు ప్రచారం కల్పించాలి.

సి. స్థానిక సంస్థలు, వారి అధీకృత ఏజెన్సీలు తయారు చేసిన కంపోస్టు నాణ్యతను పరీక్షించేందుకు లాబొరేటరీలు నెలకొల్పాలి.

డి. కంపోస్టు నాణ్యత గురించి, వ్యవసాయ భూముల్లో కంపోస్టు–రసాయనిక ఎరువుల వాడకానికి సంబంధించి సరైన

పాళ్లు ఎంత వుండాలో మార్గదర్శకాలు జారీ చేయాలి.

**9. విద్యుత్తు శాఖ బాధ్యతలు:**

సరయిన కార్యనిర్వహణ ద్వారా..

ఎ. భారీవ్యర్థం ఆధారంగా ఇంధన ప్లాంట్‌లకు వ్యర్థాల నుంచి తయారయిన విద్యుత్ అందించడానికి టారిఫ్ లేదా ఛార్జీల నిర్ధారణ.

బి. ఇంధనప్లాంట్లకు పంపే అటువంటి విద్యుత్తును తప్పనిసరిగా డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు కొనేలా చేయడం.

**10. కొత్త మరియు రెన్యూవబుల్ ఇంధనవనరుల శాఖ బాధ్యతలు:**

ఈ శాఖ సరయిన కార్యనిర్వహణ ద్వారా..

ఎ. వ్యర్థాలు ఇంధనంగా మార్చడానికి తగిన సదుపాయాల కల్పన.

బి. వ్యర్థాల నుంచి ఇంధన ప్లాంట్లకు తగిన సిబ్సిడీ లేదా ఇన్సెంటివ్‌ల కల్పన.

**11. రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల పట్టణభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు:**

1. కమీషనర్ లేదా మున్సిపల్ పాలన డైరెక్టర్ లేదా స్థానికసంస్థల డైరెక్టర్ ద్వారా రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లో పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి..

ఎ) వ్యర్థాల యాజమాన్యంలో ఈ నిబంధనలను అనుసరిస్తూ పనిచేస్తున్న స్వయంసహాయక గ్రూప్‌లు, అలాంటి ఇతర గ్రూప్‌లు, చెత్త ఏరేవారి ప్రతినిధులతోసహా రాష్ట్రంలో లేదా కేంద్ర పాలితప్రాంతాల్లోని స్టేక్‌హోల్డర్లు సంప్రదింపులతో ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యానికి రాష్ట్ర పాలసీ, వ్యూహాలు సిద్ధపరచాలి. అలాగే ఈ నిబంధనల నోటిఫికేషన్ విడుదలయిన తేదీ నుంచి సంవత్సరకాలం దాటకముందు ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యంపై జాతీయ విధానాన్ని మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జాతీయ పట్టణ పారిశుద్ధ్య విధానాన్ని సిద్ధం చేయాలి.

బి) ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యంపై ప్రభుత్వ విధానాన్ని రూపొందించే సమయంలో వ్యర్థాలను తగ్గించడం, పునర్వినియోగం, రీసైక్లింగ్, రికవరీ, నేలపూడికకు తీసికెళ్లే వ్యర్థాల్లో పలురకాల వినియోగాన్ని వీలయిన మేరకు తగ్గించడం గురించి నొక్కి చెబుతూ అలాగే పర్యావరణం, మానవ ఆరోగ్యాలపై ఘనపదార్ధవ్యర్థాల ప్రభావం వీలయినంత వరకు తగ్గించే యత్నాలపైనా దృష్టి సారించాలి.

సి) వ్యర్థాలను వీలయినంత మేరకు తగ్గించడంలో రీసైక్లింగ్ పరిశ్రమ, వ్యర్థాలనుసేకరించేవారు, చెత్తను ఎత్తేవారు, సంప్రదాయేతర రంగం పోషించే కీలకపాత్రను రాష్ట్ర విధానాలు, వ్యూహాలు ప్రస్తావించాలి. మరియు వ్యర్థాల యాజమాన్య విధానంలో అసంప్రదాయ వ్యర్థాలను సేకరించేవారి చెత్త ఎత్తేవారి పరస్పర సహకారానికి సంబంధించి విస్తృత మార్గదర్శకాలు రూపొందించాలి.

డి) ఈ నిబంధనల్లోని అన్ని ప్రొవిజన్లను అన్ని స్థానిక సంస్థలూ అమలుచేసేలా చూడాలి.

ఇ) రాష్ట్ర లేదా కేంద్రపాలితప్రాంతాల్లోని ప్రతీ పట్టణం తన మాస్టర్‌ప్లాన్‌లో, ఘనపదార్ధవ్యర్థాల ప్రాసెసింగ్, విరగడ కోసం ఏర్పాట్లు కలిగి ఉండేలా రాష్ట్ర పట్టణ ప్రణాళిక శాఖ ఆదేశించాలి. అయితే ఉమ్మడి వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యం లేదా ప్రాంతీయ పారిశుధ్య నేలపూడిక చేపట్టే సభ్యపట్టణాలకు మినహా.

ఎఫ్) భారీవ్యర్థాల ప్రాసెసింగ్, తొలగింపుల సౌకర్యార్థం ఏడాదిలోగా స్థానికసంస్థలకు తగిన భూమిని గుర్తించి కేటాయించాలి. వాటిని రాష్ట్ర లేదా, పట్టణాల మాస్టర్‌ప్లాన్ (భూ వినియోగ ప్రణాళిక)లో చూపించాలి. మెట్రోపాలిటన్,జిల్లాల ప్రణాళిక కమిటీలు లేదా పట్టణ ప్రణాళికశాఖ ద్వారా ఈ పని జరగాలి.

జి) 5 వేల చదరపు గజాలకు మించిని స్థలం కలిగిన లేదా 200 మందికి మించినివారుండే నాన్ రెసిడెన్సియల్ కాంప్లెక్స్ లేదా గ్రూప్ హౌసింగ్ లేదా వాణిజ్య ప్రాంగణానికి అభివృద్ధి ప్రణాళిక నిర్దేశించి భారీ వ్యర్థాల వికేంద్రీకరణ, ప్రాసెసింగ్, నిల్వ చేయడానికి, వేరుపరచడానికి ప్రత్యేక స్థలం ఉండేట్టు రాష్ట్ర స్థానికసంస్థలకు, పట్టణప్లానింగ్ శాఖకు ఆదేశించాలి.

హెచ్) ఘనపదార్ధవ్యర్థాల రీసైక్లింగ్, రికవరీల సౌకర్యాలకు కనీసం ఐదు ప్లాట్లు లేదా షెడ్డులు లేదా అప్రాంతంలో కనీసం ఐదుశాతం కరారు చేయడానికి ప్రత్యేక ఆర్థికమండలిని, పారిశ్రామికవాడని, పారిశ్రామికపార్కుల అభివృద్ధిపరిచేవారిని ఆదేశించాలి.

ఐ) ప్రాంతీయ పారిశుద్ధ నేలపూడిక సౌకర్యం నుంచి 50కి.మీ.(అంతకుమించి) దూరంలో ఉన్న పట్టణాలు, నగరాల గ్రూప్‌కి ఉమ్మడి ప్రాంతీయ పారిశుద్ధ్య నేలపూడిక వసతి వ్యయం భాగస్వామ్య విధానంలో ఏర్పాటుచేయడానికి, అలాంటి పారిశుద్ధ్య నేలపూడికను పటిష్టమైన యాజమాన్యం చేపట్టేలా చర్యలు చేపట్టాలి.

జె) ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం, విడదీయడం, రవాణా లేదా అటువంటి వ్యర్థాల ప్రాసిసింగ్‌కి పటిష్టమైన స్థానిక సంస్థల ఏర్పాటు.

కె) రోజుకి ఐదు టన్నులకు మించి ఘనపదార్ధ వ్యర్థాల ప్రాసిసింగ్ మరియు తొలగింపు సౌకర్యానికి రాష్ట్ర కాలుష్య నిమంత్రణబోర్డుతో సంప్రదించి బఫర్‌జోన్‌ను గుర్తించడం, మరియు

ఎల్) వ్యర్థాలను సేకరించేవారు మరియు డీలర్ల రిజిస్ట్రేషన్‌పై పథకాన్ని ఆరంభించాలి.

**12. జిల్లా మెజిస్ట్రేటు లేదా జిల్లా కలెక్టరు లేదా డిప్యూటీ కమీషనరు బాధ్యతలు:**

ఎ) ఈ నిబంధనల నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి ఏడాదిలోగా రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌ఛార్జ్ సహకారంతో స్థానిక అధికారికి తన జిల్లాలో ఘనపదార్ధవ్యర్థాల ప్రాసిసింగ్, తొలగింపు సౌకర్య నిబంధన 11(ఎఫ్)క్లాజ్ అనుసరించి తగిన భూమిని గుర్తించాలి, కేటాయించాలి.

బి) స్థానికసంస్థలు చేపట్టే ఘనపదార్ధవ్యర్థాల విభజన, ప్రాసెసింగ్, ట్రీట్‌మెంట్, విరగడ పనులను ప్రతీ మూడు మాసాలకు ఒకసారి మున్సిపల్‌పాలన కమిషనర్ లేదా డైరెక్టర్ లేదా స్థానికసంస్థల డైరెక్టర్ మరియు రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇన్‌ఛార్జ్ సెక్రటరీ సహకారంతో సమీక్షంచి అనుసరించదగ్గ సూచనలు చేయాలి.

**13. రాష్ట్రంలో లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ లేదా గ్రామపంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శి బాధ్యతలు:**

1. రాష్ట్రంలో మరియు కేంద్రపాలిత ప్రాంతాల పట్టణాభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌ఛార్జ్‌ల వలే వీరికి కూడా వారి పరిధిలో ఉన్న లేదా పరిధిలోకి వచ్చే ప్రాంతాలకు సంబంధంచి అవే బాధ్యతలు ఉంటాయి.

**14. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు బాధ్యతలు:**

కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు..

ఎ. ఈ నిబంధనల అమలుకు రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డులు మరియు కాలుష్యనియంత్రణ కమిటీలకు సహకరిస్తుంది. అలాగే స్థానిక సంస్థలు నిర్దేశించి ప్రమాణాలకు కట్టుబడి వుండేలా చేస్తుంది.

బి. అన్ని భారీవ్యర్థాల ప్రాసెసింగ్, తొలగింపు విషయంలో భూగర్భజలాలు, పరిసరాలగాలి, శబ్దకాలుష్యం, లీచెట్‌ల స్థాయిల ప్రమాణాలు రూపొందించాలి.

సి. ఘనపదార్ధవ్యర్థాల ప్రాసెసింగ్ లేదా ట్రీట్‌మెంట్ కేంద్రాల సాంకేతికతను అధూనీకరిసూ, వాటికి పర్యావరణహిత ప్రమాణాలు,నియమాలు నిర్ధారించి అవసరమైనపుడు సమీక్షిస్తుండాలి.

డి. ఘనపదార్ధవ్యర్థాల ప్రాసెసింగ్ వసతులకు లేదా ట్రీట్‌మెంట్ సాంకేతికతలను ఏర్పరచిన పర్యావరణ స్థాయిలను కనీసం సంవత్సరానికొకసారి రాష్ట్ర కాలుష్య నియంత్రణబోర్డులు లేదా కాలుష్యనియంత్రణ కమిటీల ద్వారా రివ్యూచేసి ఆ వివరాలు పరిశీలించాలి.

ఇ. ఘనపదార్ధవ్యర్థాల ప్రాసిసింగ్, రీసైక్లింగ్, ట్రీట్‌మెంట్‌కి ఏవయినా కొత్త సాంకేతిక విధానాలు ఉప యోగించదలచే ప్రతిపాదనలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు, కమిటీలు పరిశీలించి పాటించ వలసిన ప్రమాణాలు, కాలుష్యం విడుదల స్థాయిలు నిర్ధారించి వాటిని ఆరు నెలల్లో పొందుపరచాలి.

ఎఫ్. ఈ నిబంధనలు స్థానిక సంస్థలు సక్రమంగా అమలుచేస్తున్నదీ లేనిదీ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు లేదా కమిటీల ద్వారా పర్యవేక్షించాలి.

జి. ఈ నిబంధనల అమలుపై రాష్ట్ర కాలుష్య నియంత్రణబోర్డు మరియు కమిటీల నుంచీ అందిన సమాచారం ఆధారంగా వార్షిక నివేదికను రూపొందించి పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖకు సమర్పించి ఆ నివేదకను ప్రజలకు అందుబాటులోఉంచాలి.

హెచ్. రోజుకి ఐదు టన్నులు అంతకుమించి భారీవ్యర్థాన్ని ప్రాసెసింగ్,విరగడ చేసే పలుసైజుల చేపట్టేందుకు సౌకర్యాల బౌండరీల ఆవల కలిగి నివాసప్రాంతాలను, వాణిజ్య పర యితర నిర్మాణాలను నియంత్రించి బఫర్‌జోన్ యాజమాన్యానికి మార్గదర్శకాలు ప్రచురించాలి.

ఐ. ఈ నిబంధనల ప్రొవిజన్లు అనుసరిస్తున్న స్థానిక సంస్థలు, భారీవ్యర్థాల ప్రాసిసింగ్, తొలగింపు పరంగా అనుసరించాల్సిన పర్యావరణ జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు మార్గదర్శకాల ప్రచురణ.

జె. రాష్ట్రంలో వ్యర్థాల రవాణాకు సంబంధించి రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు రూపొందించాలి.

**15. విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో సెన్సెస్ పట్టణాల్లో గ్రామపంచాయితీల మరియు స్థానిక సంస్థల బాధ్యతలు:**

స్థానిక అధికారులు, పంచాయితీలు..

ఎ. ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం సంబంధించి రాష్ట్ర విధానం, వ్యూహం ప్రకారం రాష్ట్రం, భారీవ్యర్థాల యాజమాన్య ప్రణాళి రూపొందించి వ్యూహాన్ని ప్రకటించిన తేదీ నుంచి ఆరు నెలలలోగా సిద్ధం చేయాలి.దాని కాపీని ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శాఖలకు లేదా రాష్ట్ర కేంద్ర పాలిత ప్రభుత్వాలు గుర్తించిన ఏజెన్సీలకు అందజేయాలి.

బి. మురికివాడలు, అనియత జనావాసాలతో సహా ప్రతీ గృహం, వాణిజ్య సంస్థ, యితర ఆవాసంగాని ప్రాంగణాల నుంచీ ప్రతి గుమ్మం నుంచీ చెత్తనుసేకరించే, విడదీసేందుకు చర్యలు తీసుకోవాలి. మల్టీకాంప్లెక్స్ భవనాలు, మాల్స్, పెద్ద పెద్ద వాణిజ్య కాంప్లెక్స్‌లు, గృహ సముదాయాల నుంచి చెత్తను ఆయా ప్రాంగణాల ప్రధాన గేటు వద్ద లేదా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రదేశం నుంచి సేకరించాలి.

సి. చెత్త ఏరేవారిని లేదా అనియత చెత్తసేకర్తలను గుర్తించి ఆ కార్మికులకు ఒక సంఘాన్ని లేదా సంస్థను ఏర్పరచి, భారీ వ్యర్థాల సేకరణ, తరలింపు, తొలగింపు ఒక క్రమపద్దతిలో జరిగే విధంగా వారిని సంఘటితపరచి వారికి విధి, విధానాలు కల్పించాలి.

డి, చెత్తను ఇంటింటి నుంచి సేకరించేందుకు, భారీవ్యర్థాల యాజమాన్యంలో పాలుపంచుకునేవిధంగా స్వయం సహాయక బృందాలు ఏర్పాటుచేసి వారికి గుర్తింపు కార్డులు ఏర్పాటుచేయాలి.

ఇ. ఈ నిబంధనల నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి ఏడాదిలోగా వాటి ప్రొవిజన్లతో సహా బై-లాస్‌ను రూపొందించాలి. వాటిని కాలానుగుణంగా అమలుపరచాలి.

ఎఫ్. చెత్త వేసేవారి నుంచి అధికారిక ఏజెన్సీ ద్వారా ఎప్పటికప్పుడు రుసుము తీసుకునేందుకు అవసరమైన ఫీజు విధానాన్ని నిర్ధారించాలి.

జి. నేరుగా చెత్తను వేసేవారు కాగితాలు, నీళ్లసీసాలు, మందుసీసాలు, సాఫ్ట్‌డ్రింక్ డబ్బాలు, టెట్రాప్యాక్‌లు, పండ్లతొక్కలు, ప్యాకేజీ కాగితాలు మొదలైనవి డ్రైనేజీలో, పారేనీళ్లలో, రోడ్లమీద వేయడం లేదా తగుల బెట్టడం చేపట్టకుండా చూడాలి అందుకోసం ఈ నిబంధనల ప్రకారం చెత్తను పలురకాలుగా విభజించి, అధికారిక చెత్త సేకరించేవారికి లేదా సంస్థలకు,స్థానికసంస్థలకు వాటిని అందచేసే విధంగా ఆదేశాలు జారీచేయాలి.

హెచ్. వ్యర్థాల నుంచి రీసైకిల్‌కి వీలయ్యేవాటిని విడదీసి జాగ్రత్తచేయడానికి సంప్రదాయ కార్మికులకు లేదా అధికారిక కార్మికులకు అటువంటివాటిని సేకరించి పోగుచేసిపెట్టడానికి తగిన స్థలాన్ని, రెండవశ్రేణి నిల్వ వసతులను ఏర్పాటు చేయాలి. మరియు రికవరి వసతి లేదా చెత్త ఉత్పన్నమయ్యేచోటునుంచి కాగితం, ప్లాస్టిక్, మెటల్, టెక్స్‌టైల్ వంటి రీసైకిల్‌కి వీలయ్యే చెత్తను సేకరించేందుకు మరియు వేరుచేయడానికి చెత్త ఏరేవారికి లేదా సేకరించేవారికి తగిన వీలుకల్పించాలి. బయోడిగ్రేడబుల్ చెత్త వేసే డబ్బాలకు ఆకుపచ్చరంగు, రీసైక్లింగ్‌కి వీలయ్యే చెత్తే వేసే డబ్బాకు తెలుపు రంగు, నిల్వచేయగల యితర చెత్త వేసే డబ్బాలకు నలుపు రంగు వేయాలి.

ఐ. నివాసాల్లోని ప్రమాదకర చెత్తను వేయడానికి ప్రత్యేకించి కేంద్రాన్ని ఏర్పాటుచేసి చెత్తవేసేవారికి అలాంటి ప్రమాదకర చెత్తను అందులోనే వేయాలని ఆదేశించాలి. ఇటువంటి కేంద్రాన్ని పట్టణం లేదా గ్రామాల్లో ప్రతి 20చదరపు కిలోమీటర్‌కు ఒకటి ఏర్పాటు చేయాలి.అటువంటి కేంద్రాలకు గృహాల్లోని ప్రమాదకర చెత్త చేరవేసే సమయాన్ని ప్రకటించాలి.

జె. గృహాల ప్రమాదకర వ్యర్థాల్ని వాటికి కేటాయించిన కేంద్రాల్లో వేయడానికి లేదా రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా నియంత్రణ కమిటీ ఆదేశించిన విధంగా వేయడానికి సురక్షిత నిల్వ ప్రదేశాన్ని లేదా రవాణాను కల్పించాలి.

కె. వీధులు చిమ్మేటపుడు సేకరించిన ఆకులను, చెత్తఏరేవారు వాటిని తగులబెట్టకుండా సేకరించినవాటిని పోగు చేసి చెత్త సేకరించేవారికి లేదా స్థానిక సంస్థలు అధికారికంగా పేర్కొన్న ఏజెన్సీలకు అందజేయాలి.

ఎల్. భారీవ్యర్థాల యాజమాన్యం గురించి చెత్త ఏరేవారికి, సేకరించేవారికి శిక్షణ ఏర్పాటుచేయాలి.

ఎం. కూరగాయలు, పండ్లు, పువ్వులు, మాంసం, కోళ్లు, చేపల మార్కెట్ ప్రాంతాల్లో వాతావరణ కాలుష్యం లేకుండా చేయడానికి ఆయా మార్కెట్‌ప్రాంతాల్లో వీలయినచోట వికేంద్రీకరణ కంపోస్టు ప్లాంట్ ఏర్పాటుచేయాలి.

ఎన్. వీదులు, సందులు, రోజూ లేదా రోజు మార్చి రోజు, లేదా వారానికి రెండు పర్యాయాలు ఆయా ప్రాంత జనాభా, ప్రాంత పరిసరాలు, ప్రజల కార్యకలాపాల ఆధారంగా రోడ్లు చిమ్మి చెత్తను సేకరించాలి.

ఓ. వీధులు చిమ్మిన చెత్తను రవాణాకి వీలులేనప్పుడు తాత్కాలిక డబ్బాలను మూత ఉన్నవి ఏర్పాటుచేయాలి. ఇలా సేకరించిన చెత్తను స్థానికసంస్థ నిర్ణయం మేరకు కాలపరిమితి అనుసరించి తొలగించాలి.

పి. తోటలు, పార్కులు, గార్డెన్‌ల చెత్తను విడివిడిగా సేకరించి వీలయినంతవరకూ పార్కులు, గార్డెన్‌లలోనే ప్రాసెస్ చేయాలి.

క్యూ. సేకరించి వేరుపరచిన బయోడిగ్రేడబుల్ వ్యర్థాన్ని ప్రాసిసింగ్ కొరకు కంపోస్ట్‌ప్లాంట్, బయోమిథేనేషన్ ప్లాంట్ లేదా అటువంటి ప్రాసిసింగ్ సౌకర్యాలున్న చోటికి తరలించాలి. అటువంటి వ్యర్థాల ప్రాసిసింగ్ స్థలాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలి.

ఆర్. బయోడిగ్రేడబుల్‌కు వీలుగాని వ్యర్థాల్ని సంబంధిత ప్రాసిసింగ్ వ్యవస్థలకి లేదా మెటీరియల్ రికవరీ వ్యవస్థలకు లేదా రెండవశ్రేణి నిల్వ సౌకర్యాలున్న చోటికి రవాణా చేయాలి.

ఎస్. నిర్మాణ, కూల్చివేత భారీవ్యర్థాల్ని నిర్మాణ,కూల్చివేత వర్థాల యాజమాన్యం నిబంధనలు,2016 లోని నియమాల ప్రకారం రవాణా చేయాలి.

టి. వ్యర్థాల యాజమాన్యంలో కమ్యూనిటీనీ కలుపుకోవడం, గృహ కంపోస్టింగ్, బయోగ్యాస్ ఉత్పాదన, పరిసరాల పరిశుభ్రతకు, చెడు వాసనలు లేకుండా చేయడానికి వ్యర్థాలను వికేంద్రీకరణ ప్రాసిసింగ్ చేయడం గురించి ప్రచారం చేయాలి.

యు. రసాయన ఫెర్టిలైజర్ల ఉపయోగాన్ని రెండేళ్లలో మాన్పించి, తమ పరిధిలోని అన్ని పార్కులు, తోటల యాజమాన్యంలో, వీలయితే యితర ప్రాంతాల్లోనూ కంపోస్టు ను స్థానిక సంస్థలు ఉపయోగించేలా చేయాలి. రీసైక్లింగ్ సంస్థలకు అసంప్రదాయ వ్యర్థాల రీసైక్లింగ్ రంగాలనుంచీ ఇన్‌సెంటివ్‌లను కల్పించదవచ్చు.

వి. ఘనవ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాల నిర్మాణానికి,నిర్వాహణకు ఆపరేషన్‌కు మౌలిక సదుపాయాల స్వయంగా లేదా ప్రైవేటురంగం భాగస్వామ్యంతో లేదా ఏదయినా ఏజెన్సీ సహకారంతో సమకూర్చుకునేలా చూడాలి.భారీ వ్యర్థాలలోని పలురకాల భాగాలను తగిన సాంకేతికతతో చేపట్టేందుకు, పట్టణాభివృద్ధిశాఖ ఎప్పటికప్పుడు కేంద్ర కాలుష్యబోర్డు పేర్కొన్న ప్రమాణాలను, మార్గదర్శకాలను అనుసరించి వ్యవహారించేందుకు ఏజెన్సీకి వీలు కల్పించాలి. రవాణా ఖర్చులను, పర్యావరణ ప్రభావాలను తగ్గించేంతుకు వికేంద్రీకరణ ప్రాసెసింగ్‌కు ఇలా ప్రాధాన్యతనీయాలి :

i) బయోమిథనేషన్, మైక్రోబియోల్ కంపోస్టింగ్, అనెరోబిక్ డైజెషన్ లేదా మరో యితర తగిన ప్రాసెస్‌ను బయోడిగ్రేడబుల్ వ్యర్థాల బయోస్టెబిలైజేషన్‌కు ఉపయోగించాలి.

ii) వ్యర్థాల నుంచి శక్తి ప్రక్రియ ఘనవ్యర్థాల ఆధారిత విద్యుత్తుప్లాంట్లు లేదా సిమెంట్ బట్టీలకు దన్నుగా.

డబ్ల్యు. మిగులు వ్యర్థాల తొలగించేందుకు షెడ్యూల్1 నిబంధనల ప్రకారం స్వయంగా లేదా యితర ఏజెన్సీల సహకారంతో పారిశుద్య నేలపూడికపనులు, నియంత్రణ చేపట్టాలి.

ఎక్స్. వార్షిక బడ్జెట్‌లో భారీవ్యయాల నియంత్రణ, యాజమాన్య సేవలకు, పెట్టుబడుల కల్పనకు నిధులు తగినస్థాయిలో కల్పించాలి. అయితే ఈ నిధులను సక్రమంగా వినియోగించేదీ లేనిదీ భారీ వ్యర్థాల యాజమాన్యానికి యితర స్థానిక సంస్థల నిబంధనలననుసరించి యితర నిరభ్యరంతర పనులు చేపట్టడానికి నిధులు కల్పన పరిశీలన తర్వాతనే పెట్టుబడుల కల్పన చర్యలు తీసుకోవాలి.

వై. పారిశుధ్య నేలపూడిక వ్యర్థాలతో సహా రోజుకి ఐదు మెట్రిక్ టన్నులు అధిగమించిన భారీ వ్యర్థాల ప్రాసెసింగ్, ట్రీట్‌మెంట్ లేదా తొలగింపు కేంద్రం స్థాపించడానికి ఆథరైజేషన్ కోసం రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటికి ఫారమ్–1లో దరఖాస్తు చేసుకోవాలి.

జెడ్. అధికారాన్ని రెన్యూ చేయించుకోవడానికి కాలపరిమితి ముగిసే తేదీకి కనీసం అరవై రోజుల ముందు దరఖాస్తు చేసుకోవాలి.

జెడ్–ఎ) ఫారమ్ 4లో వార్షికనివేదికను తయారుచేసి ముసటి సంవత్సరం ఏప్రిల్ 30లోగా పురపాలక యాజమాన్యం కమిషనర్ లేదా డైరెక్టర్‌కి లేదా ప్రత్యేక అధికారికి సమర్పించాలి.

జెడ్–బి) వార్షిక నివేదికను తర్వాత ప్రతీ సంవత్సరం మే 31నాటికి రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌ఛార్జ్‌కి లేదా గ్రామపంచాయితీకి లేదా గ్రామీణాభివృద్ధి శాఖ మరియు కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీకి పంపాలి.

జెడ్–సి) ఇంటింటికీ వెళ్లి విడివ్యర్థాల్ని సేకరించి వ్యర్థాల్ని ప్రాసెసింగ్ లేదా తొలగించే వ్యవస్థకు వాటిని రవాణా చేసేటప్పుడు తొలిస్థాయి విడతలో విడదీసి, కలగలుపుగా ఉండే వ్యర్థాల రవాణా విధానాల గురించి కాంట్రాక్టు కార్మికులు, సూపర్‌వైజర్లకు తెలియజేయాలి.

జెడ్–డి) భారీ వ్యర్థాలను తొలగించే పనులు చేసే కార్మికులకు తగిన యూనిఫామ్, మెరిసే జాకెట్, చేతి తొడుగులు, రెయిన్‌కోట్, మరియు మాస్క్‌లు వంటి వ్యక్తిగత రక్షణ సౌకర్యాలను ఆపరేటర్ కల్పించేలా చూడాలి. అలాగే పనివారు వాటిని ఉపయోగించేట్టు చూడాలి.

జెడ్–ఇ) గ్రూప్ హౌసింగ్ సొసైటీలు, మార్కెట్ కాంప్లెక్స్‌ల ప్లాన్ అనుమతించేటపుడు వ్యర్థాల సేకరణ, విడదీసేందుకు మరియు విడదీసే వ్యర్థాల నిల్వలకు నిల్వకేంద్రాల ఏర్పాటుకు ప్రొవిజన్ కల్పించేలా చూడాలి.

జెడ్–ఎఫ్) రోడ్లమీద చెత్తవేసేవారు, ఉమ్మివేసే వారిపై, నియమాలు పాటించనివారిపై అప్పటికప్పుడు జరిమానా విధించడానికి తగిన బై–లాస్‌ను, నిబంధనలను రూపొందించాలి. ఈ బై–లాస్‌ను అనుసరించి జరిమానా విధించడానికి ప్రత్యేక అధికారులకు లేదా స్థానిక సంస్థలకు అధికారం కల్పించాలి.

జెడ్–జి) సమాచారం, విద్య, మరియు,,సమాచార ప్రచారాల ద్వారా దీన్ని గురించీ ప్రజలకు అవగాహన కల్పించాలి. చెత్తవేసేవారికి ఈ క్రిందివాటిపై అవగాహన కల్పించాలి.

1. ఉమ్మివేయకుండా ఉండడం.
2. చెత్తను వీలయినంత తక్కువ వేయడం.
3. వ్యర్థాల్ని వీలయినంతవరకూ తిరిగి ఉపయోగించడం.
4. చెత్తను డిగ్రేడబుల్‌గా, డిగ్రేడబుల్ కాని (రీ సైకిల్‌కి వీలుగా మరియు కంబస్టబుల్‌గా) వ్యర్థాలుగా, పారిశుధ్య వ్యర్థంగా, నివాసాల్లో ప్రమాదకర చెత్తగా విభజించే అలవాటు
5. హోమ్ కంపోస్టింగ్, వెర్మికంపోస్టింగ్, బయోగ్యాస్ ఉత్పాదన, లేదా కమ్యూనిటీ స్థాయి కంపోస్టింగ్ చేయడం.
6. శానిటరీ వ్యర్థాల్ని వాటి బ్రాండెడ్ ఉత్పత్తిదారులు ఇచ్చే కవర్లలోనే జాగ్రత్తగా చుట్టి లేదా స్థానికసంస్థలు సూచించిన విధంగా చుట్టి దాన్ని బయోడిగ్రేడబుల్ కాని వ్యర్థాలు వేసే డబ్బాల్లోనే వేయాలి.
7. వేరుచేసిన చెత్తను అదే స్థలంలో వేరు వేరు డబ్బాల్లో వేయాలి.
8. వేరుచేసిన వ్యర్థాల్ని చెత్త ఏరుకునేవారికి, చెత్త సేకరించేవారికి, రీసైకిల్ చేసేవారికి లేదా చెత్త సేకరించే ఏజెన్సీకి అందజేయాలి. మరియు
9. చెత్త ఏరేవారికి, సేకరించేవారికి, స్థానిక సంస్థలకు లేదా భారీ వ్యర్థాల యాజమాన్యం చేపడుతున్న స్థానిక సంస్థలు

గుర్తించిన వ్యక్తికి భారీ వ్యర్థాలు యాజమాన్యం ప్రతి నెలా యూజర్ ఫీ చెల్లించాలి.

జడ్-హెచ్)నేల పూడ్చడం, కలగలిపిన వ్యర్థాన్ని వేయడం మొదలైనవి పారిశుధ్య నేలపూడిక నిబంధన అమలు ఏర్పాటు కాలపరిమితి తర్వాత నిలిపివేయాలి.

జడ్.ఐ) ఉపయోగానికి వీలుగానివి, రీసైక్లింగ్‌కి వీలుగానివి, బయో డిగ్రేడబుల్ కానివి, దహనయోగ్యంకానివి, రియాక్టివ్‌కానివి అయిన జడ వ్యర్థాలు, మరియు ప్రాసెసింగ్‌కు ముందు వ్యర్థాలు మరియు ముందు మిగిలిన వ్యర్థాలు మాత్రమే పారిశుధ్య నేలపూడికకి మరియు పారిశుధ్య నేలపూడిక స్థలాలకు పంపడానికి అనుమతించాలి. అవి షెడ్యూల్-1లో ఇచ్చిన ప్రత్యేకతలకు తగ్గట్టు ఉండాలి. అయితే నేలపూడికకి ఏ వ్యర్థాలు వెళ్లకుండా చూడాలన్న జాగ్రతనుపాటించేందుకు ప్రతీ వ్యర్థాన్ని రీసైకిల్ చేయాలి, పునరుపయోగం చేపట్టే ప్రయత్నాలు గట్టిగా చేపట్టాలి.

జడ్-జె) మూతలులేని పాత డంప్‌సైట్స్ ఎన్ని ఉన్నాయి, ఎన్ని ఉపయోగంలో ఉన్నాయి, బయోమైనింగ్ మరియు బయోరెమిడియేషన్ సామర్థ్యాలు కలిగి ఉన్నాయా లేదా పరిశోధించి, అవసరమైనచోట ఆ స్థలాల్లో బయోమైన్, బయోరెమిడియట్ చేయడానికి చర్యలు చేపట్టేందుకు పరిశోధన మరియు విశ్లేషణ చేపట్టాలి.

జడ్-కె) బయోమైనింగ్ మరియు బయో రిమిడియేషన్ డంప్‌సైట్స్ లేనిపక్షంలో పర్యావరణానికి మరింత విఘాతం కల్గించకుండా ఉండేందుకు ల్యాండ్‌ఫిలింగ్ నిబంధనలు ప్రకారం శాస్త్రీయంగా చేపట్టాలి.

**16. రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు, మరియు రాష్ట్ర నియంత్రణ కమిటీ బాధ్యతలు :**

1. రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు, మరియు రాష్ట్ర నియంత్రణ కమిటీ..

ఎ) ఈ నిబంధనలను స్థానికసంస్థల ద్వారా వాటి పరిధుల్లో అమలుచేయాలి. అమలుపై కనీసం సంవత్సరానికి రెండు పర్యాయాలు సంబంధిత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరేట్ లేదా రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌చార్జ్ సహకారంతో సమీక్ష చేయాలి.

బి) వ్యర్థాల ప్రాసెసింగ్ మరియు తొలగించే కేంద్రాల పర్యావరణ ప్రమాణాలు ఎలావున్నాయి, వాటి పనితీరు షెడ్యూల్ 1, 2ల్లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా ఉన్నదీ లేనిదీ పరిశీలించాలి.

సి) ఫారమ్ 1 ద్వారా దరఖాస్తు చేసుకున్న స్థానిక సంస్థలు లేదా సంస్థలకు చెందిన ఏజెన్సీలు దరఖాస్తుల ప్రతిపాదనలను అవసరమయితే పరిశీలించాలి.

డి) ఆథరైజేషన్ ప్రతిపాదనను పరిశీలించడంలో రాష్ట్ర పట్టణాభివృద్ధిశాఖ, పట్టణ, గ్రామీణ ప్రణాళికశాఖ, జిల్లా ప్రణాళికకమిటీ లేదా మెట్రోపాలిటన్ ప్రాంత ప్రణాళిక కమిటీ, ఏదీ అమలుకు వీలయితే అది, విమానాశ్రయం లేదా విమానాల బేస్, నీటిపారుదలబోర్డు, రైల్వేలు, విద్యుత్తు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు, హైవేశాఖ మరియు యితర సంబంధిత ఏజెన్సీల అభిప్రాయాన్ని పరిగణలోనికి తీసుకుంటారు. వాటి అభిప్రాయం తెలియజేయడానికి వాటికి నాలుగు వారాల సమయం యివ్వాలి.

ఇ) స్థానిక సంస్థ లేదా ఎవరయినా నిర్వాహకునికి లేదా స్థానిక సంస్థలు గుర్తించిన, షెడ్యూల్ 1, 2 లలో పేర్కొన్న అర్హతలు, పర్యావరణ ప్రమాణాలు యితర యోగ్యతలు కలిగిన ఏ ఏజెన్సీకయినా ఆథరైజేషన్ జారీ చేయాలి.

ఎఫ్) పేర్కొన్న ఆథరైజేషన్ చెల్లుబాటును అనుమతిషరతులతో సరిచూడాలి.

జి) షెడ్యూల్‌లో పేర్కొన్న నిబంధనల మేరకు స్థానిక సంస్థ లేదా ఏ నిర్వాహకులైనా యితర ఏజెన్సీ అయినా పనుల్లో విఫలమైతే క్లాజ్(ఎ) క్రింద యిచ్చిన(ఆథరైజేషన్) అధికారకత్వాన్ని రద్దుచేయవచ్చు. స్థానికసంస్థ లేదా నిర్వాహకునికి ముందస్తు నోటీస్ ఇవ్వ కుండా అధికారాన్నిరద్దు చేయడం లేదా సస్పెండ్ చేయడం జరగదు.

హెచ్) ఆథరైజేషన్ రెన్యూవల్ చేయడానికి అభ్యర్థన అందుకుంటే,సామర్థ్యం ప్రమాణాల, నిబంధనల ఆచరణ పరిశీలించి స్థాయిలు,ఆథరైజేషన్ మంజూరుకు ప్రత్యేక స్థితులు సక్రమంగా నిర్వహించారా, చేపట్టారా, పర్యావరణ సంబంధిత జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా తదితర అంశాలు అన్నింటా సంతృప్తికరంగా ఉంటే తర్వాత ఐదేళ్లకు ఆథరైజేషన్ రెన్యూ చేయాలి.

2. దరఖాస్తుదారుడికి ఏదయినా చెప్పకోవడానికి అవకాశం ఇచ్చిన ఆ వివరాలు, చెప్పినదీ రికార్డుచేసిన తర్వాత రాష్ట్ర కాలుష్య నియంత్రణబోర్డు, పరిస్థితులు, కారణాలననుసరించి అతని అధికారాన్ని రెన్యూ చేయడానికి, అధికారం యివ్వడానికి తిరస్కరించవచ్చు.

3. కొత్త సాంకేతికతల విషయంలో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు ఎలాంటి ప్రమాణాలను, నిబంధనల్ని పేర్కొనలేదు గనుక,తత్సంబంధిత ఆమోదానికి కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డును సంప్రదించాల్సి ఉంటుంది.

4. ఈ నిబంధనల క్రింద షెడ్యూల్ 1,2లలో పేర్కొన్న ప్రమాణాల అమలు, ట్రీట్‌మెంట్ సాంకేతికత ఆమోదయోగ్యత మరియు అధికారానికి కల్పించిన ప్రత్యేకతలు సక్రమంగా ఉన్న లేనిదీ రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా కాలుష్యనియంత్రణ కమిటీ ఏడాదికి కనీసం ఒక్కసారి తనిఖీ చేపట్టాలి.

5. ప్రమాదకరమైన చెత్తను వేయవలసిన ప్రత్యేకించిన స్థలంలో ప్రజలు అలాంటి చెత్తను వేస్తున్నారా లేదా, ప్రమాదకర వ్యర్థాలను తొలగించడానికి స్థానిక సంస్థలకు రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా నియంత్రణ కమిటీ ఆదేశాలు యివ్వవచ్చు.

6. రాష్ట్రాల మధ్య వ్యర్థాల రవాణాను రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా రాష్ట్ర నియంత్రణ కమిటీ క్రమబద్దీకరించాలి.

**17. వాడి పారేసే ఉత్పత్తులు మరియు శానిటరీ నేప్కిన్‌లు, డయాపర్ల ఉత్పత్తిదారుల బాధ్యతలు :**

1. టిన్, గాజు, ప్లాస్టిక్ ప్యాకేజీ, మొదలైన వాడి పారేసే వస్తువుల ఉత్పత్తిదారులు లేదా అటువంటివాటిని మార్కెట్లోకి తెచ్చే బ్రాండ్‌యజమానులు వ్యర్థాలయాజమాన్యవిధానం నెలకొల్పడానికి ఏర్పాటుచేయడానికి, అవసరమైన ఆర్థికసాయం స్థానిక సంస్థలకు అందించాలి.

2. అటువంటి బ్రాండ్ యజమానులు, బయోడిగ్రేడబుల్‌గాని ప్యాకేజీలో ఆ ఉత్పత్తులను అమ్మేవారు, మార్కెట్లోకి తెచ్చేవారు వారి ఉత్పత్తుల ద్వారా ప్యాకేజీ వ్యర్థాలు ఏర్పడే వాటిని ఒకేచోట సేకరించే వీలు కల్పించాలి.

3. శానిటరీ నేప్కిన్‌లు, డయాపర్ల ఉత్పత్తిదారులు లేదా బ్రాండ్‌యాజమానులు లేదా మార్కెట్‌చేసేవారు వారి ఉత్ప త్తుల్లో రీసైక్లింగ్‌కి వీలయ్యే పదార్థాలనే వినియోగించాలి లేదా ఆయా నేప్కిన్‌లు, డయాపర్లు ప్యాకెట్‌తో పారేయడానికి వీలయ్యే సంచుల వంటివి లేదా రేపర్లు ఏర్పాటు చేయాలి.

4. అటువంటి ఉత్పత్తిదారులు, బ్రాండ్ యజమానులు, లేదా మార్కెటింగ్ కంపెనీలు తమ ఉత్పత్తులు ఉపయోగం తర్వాత జాగ్రత్తగా చుట్టిగానీ పారేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలి.

**18. ఘనపదార్థవ్యర్థాల ఆధారిత ఇంధన ప్లాంట్లు మరియు నిషేధితాల నుంచీ ఫ్యూయల్‌ను తీసే ప్లాంట్లకు వంద మీటర్ల దూరంలో ఉండే పారిశ్రామిక యూనిట్ల బాధ్యతలు :**

ఘనపదార్థవ్యర్థాల ఆధారిత నిషేధితాల నుంచి ఇంధనంతీసే, ఉపయోగించే ప్లాంట్లకు వంద కిలోమీటర్లలోపు ఉన్న పారిశ్రామిక యూనిట్లు తమ సాధారణ ఇంధన వినియోగంలో కనీసం 5 శాతం నిషేదితాలనుండి తీసిన ఇంధనం వాడాలి.నిబంధనల నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచీ ఆరు మాసాల్లోగా ఈ పని చేయాలి.

**19. ఘనపదార్థవ్యర్థాల ప్రాసెసింగ్, ట్రీట్‌మెంట్ కేంద్రం స్థాపించడానికి ప్రతిపదిక,బాధ్యతలు :**

1. ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం, ట్రీట్‌మెంట్ వసతికి తగిన భూమిని కేటాయించే బాధ్యత భూమి కేటాయింపుల శాఖ ఇన్‌ఛార్జ్ వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర పాలిత ప్రాంతం పాలనా విభాగం అటువంటి భూములను గుర్తించాలి.

2. ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం, ట్రీట్‌మెంట్‌వసతి నిర్వాహకులు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు జారీ చేసిన సాంకేతిక మార్గదర్శకాలననుసరించి దాన్ని ఏర్పాటు చేయాలి. ఈ విషయంలో పట్టణాభివృద్ధిశాఖ .ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యానికి సంబంధించిన మాన్యువల్‌ను ఎప్పటికప్పుడు సిద్ధంచేయాలి.

3. వసతి నిర్వాహకులు తప్పనిసరిగా రాష్ట్ర కాలుస్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీ ఆమోదం పొందాలి.

4. ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం, ట్రీట్‌మెంట్ కేంద్రం నిర్వాహకుడు పర్యావరణ సమస్యలు లేకుండా నిర్వహిస్తున్నదీ లేనిదీ రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు, కమిటీ పరిశీలించాలి.
5. కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు ఎప్పటికప్పుడు జారీచేసే మార్గదర్శకాలననుసరించి మున్సిపాలిటీ, పట్టణాభివృద్ధిశాఖలు ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం గురించి అందించే మాన్యువల్ లనుసరించి ఘనపదార్ధవ్యర్థాల ప్రాసెసింగ్ మరియు ట్రీట్‌మెంట్ వసతి నిర్వాహకుడు తన కేంద్రం సురక్షితంగా, పర్యావరణహితంగా పటిష్టంగా నిర్వహించేందుకు బాధ్యతవహించాలి.
6. ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం, ప్రాసెసింగ్, ట్రీట్‌మెంట్ వసతి నిర్వాహించేవారు ఫారమ్-3లోని వార్షిక నివేదిక ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30 నాటికి రాష్ట్ర కాలుష్య నియంత్రణబోర్డు, కమిటీకి, సంబంధిత స్థానిక సంస్థకీ అందజేయాలి.

**20. కొండప్రాంతాల్లో ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యానికి తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలు :**

కొండప్రాంతాల్లో నిర్వాహకులకు విధులు, బాధ్యతలు నిబంధనలు 15లో పేర్కొన్నట్టు స్థానిక అధికారులకువలె ఉంటాయి. అదనంగా ఈ క్రింది క్లాజులు ఉంటాయి.

ఎ) కొండమీద ల్యాండ్‌ఫిల్ నిర్మాణం చేపట్టరాదు. ప్రాసిసింగ్ వసతి నుంచి మిగిలిన వ్యర్థాల్ని సేకరించడానికి తగిన ఎన్‌క్లోజ్డ్ ప్రాంతంలో తరలింపు స్థలాన్ని ఏర్పాటుచేయాలి. కొండ దిగవప్రాంతంలో 25 కిలోమీటర్ల లోపు పారిశుద్ధ్య నేలపూడికకు తగిన స్థలాన్ని గుర్తించాలి. రవాణా స్థలాన్నించి మిగులు వ్యర్థాల్ని ఈ శానిటరీ ల్యాండ్‌ఫిల్‌కి చేర్చాలి.

బి) అటువంటి స్థలం లభ్యంకానప్పుడు ఇనర్ట్ మిగులువ్యర్థాల కొరకు ప్రాంతీయపారిశుద్ధ్య నేలపూడికఏర్పాటు చేయాలి.

సి) ప్రజలు రోడ్లమీద చెత్త చెదారాన్ని వేయకుండా స్థానిక సంస్థలు బై-లాస్‌ను రూపొందించాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యాటకులు అన్ని పర్యాటకప్రదేశాల్లో కాగితాలు, సీసాలు, నీళ్లబాటిల్స్, సాఫ్ట్‌డ్రింక్ క్యాన్‌లు, టెట్రాప్యాక్‌లు, లేదా యితర ప్లాస్టిక్ లేదా కాగితం వ్యర్థాలను కొండపై నుంచీ పడేయకుండా స్థానికసంస్థలు ఏర్పాటుచేసిన చెత్తడబ్బాల్లోనే వేసేటట్టుచూడాలి.

డి) కొండప్రాంతాలను సందర్శించే పర్యాటకులకు వారు ఆయా పట్టణాల్లోకి వచ్చిన వెంటనే వారు బసచేసే హొటళ్లు, గెస్ట్‌హౌస్‌ల వద్దే చెపట్టడంద్వారా అలాగే పర్యాటక పదేశాల్లో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా ఘన వ్యర్థాల యాజమాన్యానికి సంంధించిన బై-లాస్‌లు ప్రొవిజన్‌లు వివరించే ఏర్పాటు చేయాలి.

ఇ) ఘనపదార్ధవ్యర్థాలయాజమాన్యం సేవల సుస్థిరత కొరకు పర్యాటకుల నుంచి స్థానికసంస్థలు ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్యం ఛార్జీని వసూలు చేయాలి.

ఎఫ్) కొండప్రాంతాల్లో వికేంద్రీకరణ వ్యర్థాల ప్రాసిసింగ్ వసతి ఏర్పాటుకు భూకేటాయింపులశాఖ ఇన్‌ఛార్జ్ తగిన స్థలాన్ని కేటాయించాలి. స్థానిక సంస్థలే అటువంటి వసతిని ఏర్పాటుచేయాలి. మెట్లు మెట్లుగా తోటలు పెంపొందించే విధానాన్ని అమలుచేయడానికి కొండమీద వీలయినంత ప్రదేశాన్ని ఉపయోగించవచ్చు.

**21. వ్యర్థాల నుంచి ఎనర్జీ ప్రాసిస్ అర్హత :**

1. రీసైకిల్ కాని వ్యర్థాలు 1500 కెసిఎఎల్/కెజిలు అంతకంటే ఎక్కువ కాలోరిఫిక్ విలువున్నది నేలపూడికమీద వేయరాదు. దాన్ని శక్తి ఉత్పత్తికి వాడాలి. రిఫ్యూజ్డ్ డిరైవ్డ్ ఫ్యూల్‌నుంచి ఇంధనం తీయడానికి లేదా రెఫ్యూజ్ డిరైవ్డ్ ఫ్యూయల్ సిద్ధంచేయడానికి ఫీడ్‌స్టాక్‌గా ఇవ్వడం మాత్రమే శక్తిని వాడాలి.
2. అత్యధిక కాలరీలవ్యర్థాలను సిమెంటు లేదా థర్మ విద్యుత్తు ప్లాంట్లలో ప్రాసిసింగ్‌లో సహాయకారిగా మాత్రమే ఉప యోగించాలి.
3. రోజుకు ఐదు టన్నులమించి వ్యర్థాల ప్రాసిసింగ్ చేపట్టే స్థానిక సంస్థ లేదా ఈ వసతి నిర్వాహకుడు లేదా వారు నియమించిన ఏజెన్సీ వ్యర్థాల నుంచి ఇంధనం తయారుచేసే ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా కాలుష్యనియంత్రణ కమిటీకి, వారిలో ఎవరికయినా ఫామ్1 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

4. వ్యర్థాల నుంచి ఇంధన తయారీవసతి కల్పనకు అందుకున్న దరఖాస్తును రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా కమిటీ దరఖాస్తును పరిశీలించిన తర్వాత 60 రోజులలోగా అనుమతినివ్వాలి.

**22. అమలు పరిచేందుకు కాల వ్యవధి :**

ఈ నిబంధనలు అమలు చేయడానికి మౌలిక సదుపాయాలను స్థానిక సంస్థలు మరియు యితర సంబంధిత అధికారులు, ఎవరయినాసరే, వారికి వారు స్వయంగా నేరుగా లేదా ఏదయినా ఏజెన్సీ ద్వారానయినాసరే క్రిందపేర్కొన్న కాలవ్యవధి ప్రకారం చేపట్టాలి..

| క్ర.సం. | చర్య | నిబంధనల నోటిఫికేషన్ తేదీ నుంచి కాలపరిమితి |
|---|---|---|
| **1** | **2** | **3** |
| 1. | ఘనపదార్థవ్యర్థాల ప్రాసెసింగ్ వసతు ఏర్పాటుకు తగిన స్థలం గుర్తింపు | 3సం. |
| 2. | 5 లక్షల లోపు జనాభా ఉన్న క్లస్టర్లలో ప్రాంతీయ అధికారులు కామన్ ప్రాంతీయ పారిశుద్ధ్య నేలపూడిక వసతిని తగిన స్థలాన్ని గుర్తించడం, 5 లక్షల కంటే ఎక్కువమంది జనాభా ఉన్నచోట ప్రాంతీయ అధికారులందరూ ఉమ్మడి పారి శుద్ధ్య నేలపూడిక వసతికి లేదా కేవలం పారిశుద్ధ్య నేలపూడిక కొరకు భూమిని గుర్తించాలి. | 1 సం. |
| 3. | ఘనపదార్థవ్యర్థాల ప్రాసెసింగ్ వసతికి మరియు పారిశుద్ధ్యనేలపూడిక వసతికి తగిన స్థలాల సేకరణ. | 2 సం. |
| 4. | బయోడిగ్రేడబుల్, రీసైక్లింగ్‌కి వీలయ్యే, కంబస్టబుల్ పారిశుద్య వ్యర్థాలు, నివాసాల్లో ప్రమాదకర వ్యర్థాలు, ఇనెర్ట్ వ్యర్థాలు వలె వ్యర్థాలను చెత్తవేసేవారు విడదీసేలా చేయాలి. | 2 సం. |
| 5. | వేరుచేసిన వ్యర్థాలను ఇంటింటినుంచి సేకరించి మూతవేసిన వాహనాల్లో ప్రాసెసింగ్ లేదా డిస్పోజ్ స్థలానికి చేర్చడం | 2సం. |
| 6. | నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను ప్రత్యేకంగా నిల్వచేసిన సేకరించిన వ్యర్థాల రవాణా. | 2 సం. |
| 7. | లక్ష అంతకు మించి జానాభా వున్న ప్రాంతాల్లో స్థానిక సంస్థలు భారీ వ్యర్థాల ప్రాసెసింగ్ వసతి కల్పన. | 2సం. |
| 8. | లక్షలోపు జనాభా ఉన్న సెన్సెస్ పట్టణాల్లో స్థానిక సంస్థలు ఘనపదార్థవ్యర్థాల ప్రాసెసింగ్ వసతి కల్పన. | 3 సం. |
| 9. | 5 లక్షల లేదా అంతకుమించి జనాభాకోసం నిబంధనల క్రింద ప్రాసెసింగ్ వసతి నుంచీ మిగులు వ్యర్థాలు లేదా ఇనెర్ట్ వ్యర్థాల డిస్పోజ్ చేయడానికి ఉమ్మడి లేదా కేవలం పారిశుద్ధ్య నేలపూడిక స్థానిక సంస్థలు ఏర్పాటుచేయడం. | 3 సం. |
| 10. | నిబంధనల అనుమతిమేరకు 5 లక్షల మంది జనాభా గల సెన్సెస్ పట్టణాల్లో మరియు స్థానికసంస్థలు ఉమ్మడి ప్రాంతీయ పారిశుద్ధ్య నేలపూడిక ఏర్పాటు. | 3 సం. |
| 11. | చెత్తవేసే పాత మరియు వాడని డంప్‌సైట్లు బయోరీమోడియేషన్ లేదా మూతలువేయుట. | 5 సం. |

**23. రాష్ట్రస్థాయి సలహా సంస్థ :** 1. ఈ నిబంధనల నోటిఫికేషన్ తేదీ నుంచి ఆరుమాసాలలోగా రాష్ట్ర లేదా కేంద్ర పాలితప్రాంతాల స్థానికసంస్థల సంబంధితశాఖల ఇన్‌చార్జీలు రాష్ట్రస్థాయి అడ్వయిజరీ బోర్డును ఏర్పాటుచేయాలి.

అందులో వీరు ఉంటారు...

| వ.సం. | హెూదా | సభ్యుడు |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1. | పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి లేదా రాష్ట్ర ప్రాంతీయ స్వయంపాలన శాఖ | చైర్‌పర్సన్, ఎక్స్ఆఫిషియో |
| 2. | రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి స్థాయికి తగ్గని పంచాయితీ లేదా గ్రామీణాభివృద్ధిశాఖకి చెందిన ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| 3. | రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూశాఖకిచెందిన ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్అఫిషియో |
| 4. | భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ మరియు పర్యావరణ మార్పుల శాఖ నుంచి ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| 5. | భారత ప్రభుత్వం పట్టణాభివృద్ధి శాఖ నుంచి ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| 6. | భారత గ్రామీణాభివృద్ధిశాఖ నుంచీ ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| 7. | కేంద్ర పర్యావరణ నియంత్రణ బోర్డు నుంచి ఒక ప్రతినిధి | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| 8. | రాష్ట్ర పర్యావరణ నియంత్రణ బోర్డు లేదా పర్యావరణ నియంత్రణ | సభ్యుడు, ఎక్స్ అఫిషియో |
| | కమిటీ నుంచి ఒక ప్రతినిధి. | |
| 9. | నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లేదా స్టేట్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ | సభ్యుడు, ఎక్స్అఫిషియో. |
| | ఆఫ్ టెక్నాలజీ నుంచి ఒక ప్రతినిధి | |
| 10. | రాష్ట్ర ఛీఫ్ టౌన్‌ప్లానర్ | సభ్యుడు |
| 11. | రోటేషన్ పద్ధతిలో స్థానిక సంస్థల నుంచి ముగ్గురు ప్రతినిధులు | సభ్యుడు |
| 12. | రోటేషన్ పద్ధతిలో సెన్సెస్ పట్టణాలు లేదా అర్బన్ అగ్లోమేరేషన్ నుంచి | ఇద్దరు ప్రతినిధులు. సభ్యులు |
| 13. | భారీవ్యర్థాల యాజమాన్యానికి లేదా అసంప్రదాయ రీసైక్లింగ్‌చేసేవారు లేదా చెత్త ఏరేవారికి పనిచేస్తున్న ప్రభుత్వ ప్రజాసంస్థ లేదా ఎన్‌జీఓ నుంచి ఒక ప్రతినిధి. | సభ్యుడు |
| 14. | కేంద్ర లేదా రాష్ట్ర స్థాయిలో పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ నుంచి ఒక ప్రతినిధి. | సభ్యుడు. |
| 15. | వ్యర్థాల రీసైక్లింగ్ పరిశ్రమ నుంచి ఒక ప్రతినిధి. సభ్యుడు | |
| 16. | ఈ అంశాలసంబంధిత యిద్దరు నిపుణులు. సభ్యులు | |
| 17. | రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ కార్మిక శాఖల నుంచి కోఆప్టెడ్ ప్రతినిధి ఒకరు. | సభ్యుడు. |

2. ఘనపదార్థవ్యర్థాలయాజమాన్యంపై రాష్ట్రవిధానం, ఈ నిబంధన అమలు రివ్యూ చేసేందుక ఆరు నెలలకోసారి రాష్ట్రస్థాయి సలహా సంస్థ సమావేశం కావాలి. నిబంధనల అమలు సక్రమంగా చేపట్టేందుఉ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సూచనలు, సలహాలు యివ్వాలి.

3. ఈ రివ్యూ నివేదిక కాపీని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీకి తగిన చర్యలు చేనట్టేందుకు పంపాలి.

**24, వార్షిక నివేదిక :**

1 వసతి నిర్వాహకులు వార్షిక నివేదికను ఫామ్ 3లో స్థానిక సంసథకు లేదా ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 30వ రోజు ముందే అందజేయాలి.

2. స్థానిక సంస్థ తన నివేదికను ఫామ్ 4 ద్వారా రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీకి మరియు సంబంధిత రాష్ట్రం లేదా కేంద్రపాలితప్రాంతం మెట్రోపాలిటన్ నగరమయితే పట్టణాభివృద్ధిశాఖ సెక్రటరీ ఇన్‌ఛార్జ్‌కి మరియు రాష్ట్రంలో మున్సిపల్‌పాలన డైరెక్టర్ లేదా కమీషనర్ మున్సిపల్‌పాలన లేదా పట్టణ ప్రాంతీయసంస్థల ఆఫీసర్ ఇన్‌ఛార్జ్‌కి రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థలకయితే ప్రతీ జూన్ 30వ రోజున లేదా అంతుకుముందు అందజేయాలి.

3. నిబంధనల అమలు గురించి లేదా అమలు చేయని సంస్థలపై చర్యలు గురించిన వార్షిక నివేదికను ప్రతీ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీకి ఏదయినా, సమగ్ర నివేదికను కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు మరియు పట్టణాభివద్ధి శాఖకు ప్రతీ సంవత్సరం జులై 31వ తేదీనాటికి ఫారమ్ 5 ద్వారా అందజేయాలి.

4. ఈ నిబంధనలను దేశంలోని స్థానిక సంస్థలు సక్రమంగా అమలుచేస్తున్నదీ లేనిదీ తెలియజేసే సమగ్రవార్షిక నివేదికను కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు, పట్టణాభివృద్ధి శాఖ, పర్యావరణశాఖ అటవీ మరియు వాతావరణ శాఖలకు సూచనలు సలహాలతోపాటు ముందటి సంవత్సరం ఆస్టు 31వ రోజు లేదా అంతకుముందు అందజేయాలి.

5. ఈ నివేదికను కేంద్ర కాలుష్య నియంత్రణా కమిటీ తన సమావేశంలో రివ్యూ చేస్తుంది.

**25. ప్రమాదాల నివేదిక :** భారీ వ్యర్థాల ప్రాసిసింగ్ లేదా ట్రీట్‌మెంట్ లేదా తొలగించే వసతి లేదా ల్యాండ్ ఫిలింగ్ స్థలం దగ్గర ఏదయినా ప్రమాదం జరిగితే వసతి ఆఫీసర్‌ఇన్‌ఛార్జ్, ఫారమ్ 4 ద్వారా స్థానిక సంస్థకు తెలియజేయాలి. స్థానిక సంస్థ పరిస్థితిని సమీక్షించి అవసంమైన సూచనలు, ఆదేశాలు ఆ వసతి ఇన్‌ఛార్జ్ అధికారికి జారీ చేస్తారు.

## షెడ్యూల్ 1

**(నిబంధన 15(W), (Zi),16(1),బి(E),16(4) చూడండి)**

**పారిశుద్ధ్య నేలపూడిక వివరణ**

**ఎ) స్థలం ఎంపికకు ప్రాతిపదిక :**

1. ఈ వ్యవహారాలు చూసే వాఫిజ్య భూ కేటాయింపు న్యశాఖ భారీవ్యర్థాల ప్రాసెసింగ్ మరియు ట్రీట్‌మెంట్ వసతికి తగిన భూమిని అటువంటికి కేటాయించాలి.

2. తగిన నిర్మాణప్లాన్, మరియు వంతులవారీ నిర్మాణవిధానం సంబంధిత పక్కా డాక్యుమెంట్లతో శానిటరీ లాండ్‌ఫిల్ స్థలాన్ని రూపొందించి అభివృద్ధిచేయాలి. ఉన్నదాని ప్రక్కనే మరొకటి క్రొత్తగా నిర్మించాల్సి వస్తే, ఉన్న లాండ్‌ఫిల్ స్థలం ప్లాన్ అటువంటి ప్రతిపాదిత నేలపూడిక అందులో భాగం కావాలి.

3. సమీపంలోని వ్యర్థాల ప్రాసిసింగ్ వతులను ఉపయోగించేదిగా పూడిక స్థలం ఉండాలి. లేకుంటే వ్యర్థాల ప్రాసిసింగ్ వసతి నేలపూడికస్థలంలో భాగంగా ఉండేట్టు చూడాలి.

4. పూడిక స్థలాన్ని భారతప్రభుత్వం పట్టణాభివృద్ధిశాఖ మరియు కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు మార్గదర్శకాలను అనుసరించి ఏర్పాటు చేయాలి.

5. గత ఐదేళ్లుగా ఉపయోగంలో ఉన్న నేలపూడికల స్థలాలను ఈ షెడ్యూల్‌లో పేర్కొన్న ప్రత్యేక నిబంధనలకు అనుగుణంగా మెరుగుపరచాలి.

6. నేలపూడిక స్థలం కనీసం 20–25 సంవత్సరాలు ఉండేట్లు పెద్దదిగా ఉండాలి, ల్యాండ్‌ఫిల్‌సెల్స్ నీరు నిల్వ ఉం దకుండా, దుర్వినియోగంగాకుండా ఉండేలా ఒక పద్ధతి ప్రకారం మెరుగుపరచాలి.

7. నేలపూడికస్థలాలు నదులకు 100 మీటర్ల దూరంగా, చెరువులకు 200 మీటర్ల దూరంగా, హైవేలు, నివాసాలకు, పార్కులకు మరియు నీటిసరఫరా బావులకు 200 మీటర్లు దూరంగా మరియు విమానాశ్రయాలకు, ఎయిర్‌బేస్‌లకు 20 కిలోమీటర్ల దూరంగా ఉండాలి. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో నేలపూడికస్థలాలు విమానాశ్రయాలకు, ఎయిర్‌బేస్‌లకు 10మరియు 20 కి.మీ దూరంలో పౌరవిమానయాన అధారిటీ లేదాఎయిర్‌ఫోర్స్ లేదా ఎయిర్‌బేస్ అధికారుల నుంచి అభ్యంతరం లేదన్న సర్టిఫి కెట్ అందిన తర్వాత ఏర్పాటు చేయవచ్చు. నేలపూడిక స్థలాలను కనీసం వంద సంవత్సరాలుగా రికార్డయిన వరద ప్రాంతాల్లో, కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో, చిత్తడినేల, సంక్లిష్టమైన ఆవాసప్రాంతాల్లో, సునిశిత ఇకో పర్యావరణప్రాంతాలలో ఈ నేలపూడిక స్థలాలు నిర్మాణం చేపట్టరాదు.

8. నేలపూడిక మరియు వ్యర్థాల ప్రాసెసింగ్ మరియు భారీవ్యర్థాల డిస్పోజ్ స్థలాలను టౌన్‌ప్లానింగ్ శాఖ వినియోగ ప్రణాళికలో చూపాలి.

9. రోజుకి ఐదు టన్నులు మించి భారీవ్యర్థాల ప్రాసిసింగ్‌వసతి చుట్టు అభివృద్ధిచేయని బఫర్‌జోన్ చేపట్టాలి. ఇది భారీ వ్యర్థాల ప్రాసిసింగ్ డిస్పోజల్‌వసతి మొత్తం ప్రాంతంలో భాగమై ఉండాలి. సంబంధిత రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సంప్రదింపులతో స్థానికసంస్థ బఫర్‌జోన్‌ను ప్రత్యేకించి పేర్కోనాలి.

10. బయోమెడికల్ వ్యర్థాల నిబంధనలు 2016, ఎప్పటికప్పుడు చేసే సవరణల ప్రకారం బయోమెడికల్ వ్యర్థాలను తొలగించాలి. ప్రమాదకర వ్యర్థాలను ప్రమాదకర మరియు ఇతర వ్యర్థాల (యాజమాన్యం మరియు సరిహద్దుల దాటి కదలిక) నిబంధనలు 2016 ఎప్పటికప్పుటి సవరణల ప్రకారం నిర్వాహణ చేపట్టాలి. అలాగే ఇ–వ్యర్థాలు (యాజమాన్యం) నిబంధనలు 2016 సమయానుకూల సవరణల ప్రకారం యాజమాన్యం చేపట్టాలి.

11. అత్యవసర సమయంలో సహజసిద్ధ అవాంతరాల సమయంలో వ్యర్థాల ప్రాసిసింగ్ పనులు చేపట్టలేనప్పుడు తాత్కాలిక భారీవ్యర్థాల నిల్వలకు నేలపూడిక వద్ద స్తావరాలు ఏర్పాటుచేయాలి.

**బి) శానిటరీ ల్యాండ్‌ఫిల్ వద్ద వసతుల అభివృద్ధికి ప్రాతిపదిక :** 1.నేలపూడిక స్థలాల్లోకి వాహనాల రాకపోకల నియంత్రణకు, అనధికార వ్యక్తులు, జంతువులు రాకుండా కట్టడిచేయడానికి ఆ స్థలం చుట్టూ ముళ్లకంచె ఏర్పాటు చేయాలి.

2. నేలపూడిక స్థలానికి వెళ్లే రోడ్డు అక్కడి రోడ్ల వాహనాల రాకపోకలతో మరింత దుమ్ము రేగకుండా ఉండడానికి వాహనాలు ఇబ్బంది లేకుండా కదలడానికి వీలుగా రోడ్లను కాంక్రీట్ లేదా సిమెంట్ చేయాలి.

3. స్థలంలోకి తెచ్చే వ్యర్థాలను పరిశీలించడానికి వీలుండాలి, రికార్డులు రాసేందుకు కార్యాలయం ఉండాలి. వస్తు సామగ్రి , కాలుష్య నియంత్రణ యంత్రపరికరాలు ఉంచేందుకు షెడ్డు ఉండాలి. ల్యాండ్‌ఫిల్‌స్థలం నిర్వాహకుడు తమ వద్దకు వచ్చే వ్యర్థాల, ప్రాసెసింగ్, డిస్పోజల్ సంబంధిత రికార్డు చేపడుతుండాలి.

4. ల్యాండ్‌ఫిల్ స్థలానికి తెచ్చే వ్యర్థాల బరువు కొలిచేందుకు బరువుకొలిచే యంత్రాన్ని అలాగే అగ్నిప్రమాదాన్నుంచి రక్షించే ఏర్పాట్లు కల్పించాలి.

5. త్రాగునీరు, శానిటరీ వసతులు (ముఖ్యంగా కార్మికులకోసం వాషింగ్ లేదా స్నానాలవసతి) రాత్రిపూట కార్మికులు పనిచేయడానికి వీలుగా లైటింగ్ సౌకర్యం ఏర్పాటుచేయాలి.

6. ల్యాండ్‌ఫిల్ చోట కార్మికులకు ఆరోగ్య సంరక్షణతోపాటు అన్ని భద్రతా చర్యలు ఉండేలా చూడాలి.

7. ఘనపదార్థవ్యర్థాల్ని తెచ్చే వాహనాల పార్కింగ్, శుభ్రం చేయడానికి, కడగడానికి వీలుకల్పించాలి. ఆ నీటిని సక్రమంగా పారే ఏర్పాట్లూ చేయాలి.

**సి) నేలపూడిక నిర్వహణ, మరియు పూడిక పూర్తయిన తర్వాత మూసివేయడానికి నిర్దేశాలు:**

1. నేలపూడిక వ్యర్థాలు పల్చని పొరల్లా ఉండాలి. అత్యధిక మందంగా ఉండాలంటే భారీ కంపాక్టర్లు ఉపయోగించాలి. అత్యధిక వర్షపాతం ఉండే ప్రాంతాల్లో భారీ కంపాక్టర్లు ఉపయోగించలేరు. అందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాల్సి

ఉంటుంది.

2. ఘపదార్థవ్యర్థాల కంపోస్టింగ్ లేదా రీసైక్లింగ్ లేదా ఇంధన రికవరీకి ప్రాసెసింగ్ వసతి కల్పించేవరకూ వ్యర్థాలను శానిటరీ నేలపూడికకి పంపించాలి.నేలపూడికను ప్రతీ పనిరోజూ ముగిసినపుడు కనీసం 10 సెం.మీ మట్టి, ఇనర్ట్ వ్యర్థ లేదా నిర్మాణ పరికరాలతో నింపాలి.
3. వర్షాకాలం ఆరంభానికి ముందు నీరు చొచ్చుకుపోకుండా ఉండేందుకు ల్యాండ్‌ఫిల్‌పై తాత్కాలికంగా 40-65 సెం.మీ మందం మట్టిని తగినవిధంగా గ్రేడింగ్ చేసి వేయాలి. ల్యాండ్‌ఫిల్ నుంచి నీరు పారడానికి వీలుగా తగినవిధంగా డ్రైనేజ్ నిర్మించాలి.
4. ల్యాండ్‌ఫిల్ పూర్తయిన తర్వాత, నీటిప్రవేశం, మట్టికోత తగ్గించడానికి మూతను తయారుచేయాలి. చివరగా పెట్టే మూత ఈ కింది ప్రత్యేకతలు కలిగి ఉండాలి..

   ఎ) చివరగా పెట్టేమూతకి 60సెం.మీ బంకమన్ను లేదా గట్టిమట్టిపొర వుండాలి.ఆ మట్టి పర్మియేంబిలిటీ కోయెఫిషియంట్ $1\times10^{-7}$ సెం.మీ/సెకనుకన్నా తక్కువుండాలి.

   బి) అంటి ఉన్న మట్టిపైన, 15 సెం.మీ డ్రైనేజ్‌లేయర్ ఉండాలి.

   సి) సాధారణ మొక్కలు పెరగడానికి, నేలపగుళ్లను అడ్డుకోవడానికి, డ్రైనేజ్ లేయర్‌పైన 45 సెం.మీ వెజిటేషన్‌లేయర్ ఉండాలి.

**డి. కాలుష్య నియంత్రణ అర్హతలు: నేలపూడిక పనుల ద్వారా సంభవించే కాలుష్యం నివారించేందుకు ఈ క్రింది జాగ్రత్తలు చేపట్టాలి. అవి :**

1. ఘన వ్యర్థాలున్న ప్రదేశంలో నేలపూడిక ప్రదేశం నుంచీ నేలమీద పారేనీటి ప్రవాహాన్ని మళ్లించేట్టు, లీచెట్స్ నుంచి వచ్చే నీటిని వర్షం నీటితో కలవకుండేట్టుగా వర్షం నీరు పారే డ్రైనేజ్‌ని ఏర్పాటు చేయాలి. డ్రైనేజ్ నుంచి వర్షం నీరు పొంగిపొర్లకుండా లీచెట్స్‌ను(మలిన ద్రావణాలు) తగ్గించేందుకు, మరియు నేలమీద పారే నీటికాలుష్యాన్ని అడ్డుకునేలా ఏర్పాట్లు కల్పించాలి. నీరు పొర్లిపోకుండా అడ్డుకునేందుకు,నాచుమొక్కలు ఎదగకుండా ఇది నిరోధస్తుంది.
2. వ్యర్థాలను పారేసే ప్రాంతంలో గోడలకు, బేస్‌మెంట్‌కి పెర్మియబుల్‌గాని లైనింగ్ విధానం ఉండాలి. ల్యాండ్‌ఫిలింగ్ మిగులును అడ్డుకునే వ్యర్థాల ప్రాసెసింగ్‌వసతులు లేదా కలగలిపిన వ్యర్థాలు లేదా ప్రమాదకర (ఎయిరోసోల్స్,బ్లీచెస్, పాలిష్‌లు, బ్యాటరీలు, నూనె వ్యర్థాలు, పెయింట్ వస్తువులు, మరియు పెస్టిసైడ్స్ వంటివి) వ్యర్థాలకు 1.5 ఎంఎం మందంగల అధిక డెన్సిటీ పాలిథిలీన్ (హెచ్‌డిపిఇ) జియో మెంబ్రేన్ లేదా జియో సింథటిక్ కాంపోజిట్ లైనర్ లేదా దానికి సమానమైనది పై పూతగా 90 సెం.మీ మట్టి (మట్టి లేదా ఇసుక) వేయాలి.పరిమియబిలిటీ కోయెఫిషియంట్ $1\times10^{-7}$ సెం.మీ/సెక. కంటే ఎక్కువ కానిది ఉండాలి. నీటిమట్టం మట్టి బేస్‌కి లేదా ల్యాండ్‌ఫిల్స్ క్రింద ఏర్పాటుచేసిన అదనంగా పట్టిన ఇసుక సరిహద్దు లేయర్‌కి కనీసం రెండు మీటర్లు క్రిందకి ఉండాలి.
3. మలినద్రావణాల(లీచెట్స్) సేకరణ మరియు ట్రీట్‌మెంట్‌తోసహా నిర్వహణకు ప్రొవిజన్ కల్పన అనుమతించిన విధంగా లీచెట్స్ రీసైక్లింగ్ లేదా వినియోగం చేపట్టాలి. లేకుంటే, సీవరేజ్ లైనులోకి విడిచిపెట్టాలి. షెడ్యూల్ 2లో ప్రత్యేకంగా పేర్కొన్న ప్రమాణాలను పాటించిన తర్వాత, అవేమీ లేనిపక్షంలో లీచెట్స్‌ను బహిరంగ వాతావరణంలో విడిచేయాలి.
4. లీచెట్స్ ఏ మురుగుకాల్వ, వరద, నది, కాలువ లేదా చెరువులోకి వెళ్లకుండా అడ్డుకునే ఏర్పాటు చేయాలి. పారే నీటిలో లేదా ఘనవ్యర్థాలతో లీచెట్‌ద్రావణం కలిస్తే, ఆ నీటిని సంబంధిత అధికారులు ట్రీట్ చేయాలి.

**ఇ. నీటినాణ్యత నియంత్రణ అర్హత :**

1. నేలపూడిక స్థలాన్ని ఏర్పాటుచేసే ముందు, ఆ ప్రాంతంలోని నీటి నాణ్యత, సంబంధిత మౌలిక వివరాలను భవిష్యత్ అవసరాలకోసం రికార్డు చేసి ఉంచాలి. నేలపూడిక స్థలం పిట్టగోడకి 50 మీటర్ల లోపు నీరు కలుషితమవకుండా నిర్ధారించేందుకు సంవత్సరంలో ఎండాకాలం, వర్షాకాలం మరియు వర్షాకాలాల్లో ముందు సమయంలో నీటి నాణ్యతను పరిశీలించాలి.
2. నీటి నాణ్యత నిర్ధారితమయిన తర్వాతనే నేలపూడిక స్థానంలో చుట్టుప్రక్కలా ఏ అవసరానికైనా (త్రాగడానికి, పంటలకి సహా) గ్రౌండ్ వాటర్‌ను ఉపయోగించాలి. త్రాగునీటికి ఈ క్రింది ప్రత్యేకతలు నీటి నియంత్రణకు అమలవుతాయి. అవి:

| వ.సం. | పరిమితులు | IS 10500:2013.Edition 2.2(2003-9) ప్రకారం ఆశించిన పరిమితి (మి.గ్రా/లీ pH కి తప్ప) |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | ఆర్సెనిక్ | 0.01 |
| | కాడ్మియమ్ | 0.001 |
| | క్రోమియమ్($Cr^{6+}$ వలె) | 0.05 |
| | రాగి | 0.05 |
| | సైనైడ్ | 0.05 |
| | లెడ్ | 0.05 |
| | మెర్క్యురీ | 0.001 |
| | నికిల్ | - |
| | నైట్రేట్ $NO_3$ వలె | 45.0 |
| | pH | 6.5 - 8.5 |
| | ఇనుము | 0.3 |
| | మొత్తం హార్డ్‌నెస్ ($CaCO_3$ వలె) | 300.0 |
| | కరిగే ఘనపదార్థాలు | 500 |
| | ఫినోలిక్ కాంపౌండ్స్ | |
| | ($C_6H_5OH$ వలె) | 0.001 |
| | జింక్ | 5.0 |
| | సల్ఫేట్ ($SO_4$ వలె) | 200 |

**ఎఫ్. గాలి నాణ్యత నియంత్రణ ప్రమాణాలు:**

1. ప్రాంగణంలో దుర్వాసన తగ్గించేందుకు, నేలపూడిక స్థలం నుంచి గ్యాస్ వ్యాపించకుండా అడ్డుకునేందుకు,దానిపైన నెంచిన మొక్కలను కాపాడేందుకు గ్యాస్ సేకరణ విధానంతోపాటు నేలపూడికగ్యాస్ నియంత్రణ విధానాన్ని ఏర్పాటు చేయాలి. నేలపూడికగ్యాస్ రికవరీని పెంచడానికి, గ్యాస్ సేకరణ బావులతోపాటు జియోమెంబ్రేన్స్‌ను ఉపరితల వ్యవస్థలో

ఉపయోగించేవిషయమై ఆలోచించాలి.

2. లాండ్‌ఫిల్ వద్ద ఉత్పత్తయిన మీథేన్ గ్యాస్ స్థాయి లోయర్ ఎక్స్‌ప్లోజివ్ పరిమితిని 25 శాతం మించకుండావుండాలి.
3. ల్యాండ్‌ఫిల్ స్థలంవద్ద సేకరించి నుంచీ నేలపూడిక గ్యాస్‌ను నేరుగా థర్మల్ వాడకానికి లేదా విద్యుదుత్పత్తికి దేనికి వీల యితే దానికి ఉపయోగించాలి. లేకుంటే, నేలపూడికగ్యాస్‌ను తగులబెట్టాలి. నేరుగా వాతావరణంలోకి తప్పించుకుకోకుండా లేదా అక్రమ టాపింగ్‌కి అవకాశం లేకుండా చేయాలి.
4. నేలపూడిక స్థలంలో పరిసరాల్లోని గాలినాణ్యతను నిరంతరం పర్యావేక్షించాలి. స్థలంలోని గాలి, పారిశ్రామికవాడ ప్రాంతాల్లో ఉండాల్సిన గాలినాణ్యతలు కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు నిర్దేశించిన స్థాయిలో ఉండాలి.

**జి. నేలపూడిక స్థలంలో చెట్లు పాతడానికి ఉండాల్సిన అర్హతలు: నేలపూడిక స్థలంలో మొక్కల పెంపకం ఈ క్రింది ప్రత్యేకతల ఆధారంగా ఉండాలి..**

ఎ. విపరీత వాతావరణానికి, కరవుస్థితికి తట్టుకోగల అక్కడి ఖాద్యయోగ్యం కాని సతతహరిత మొక్కలు పెంచాలి.

బి. ఈ మొక్కల వేళ్లు భూమిలో 30సెం.మీ కంటే లోపలికి వెళ్లనివిగా ఉండాలి. అలాంటి మొక్కల్నే ఎంపికచేయాలి. నేలపూడిక స్థలం సుస్థిరపడేవారకూ ఈ పరిస్థితి ఉంటుంది.

సి. మొక్కలు తక్కువస్థాయిలో పోషకాల్ని తీసుకుని బతకగలిగేవి ఎంపిక చేయాలి.

డి. నేల చీలిపోకుండా జాగ్రత్త పడేవిధంగా మొక్కలు దట్టంగా నాటాలి.

ఇ. రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డులు లేదా కాలుష్య నియంత్రణ కమిటీల అనుమతితో నేలపూడిక సరిహద్దు చుట్టూ చెట్లు పెంచాలి.

**హెచ్. నేలపూడిక స్థలం తర్వాతి జాగ్రత్తల ప్రమాణాలు :**

1. నేలపూడికస్థలం మూసివేసిన తర్వాత సంరక్షణ కనీసం పదిహేనేళ్లపాటు చేపట్టాలి. సుదీర్ఘ రక్షణపర్యావేక్షణకు ఈ క్రింది ప్రణాళిక అవసరం –

   ఎ) నేలపూడిక స్థలం చివరగా మూసేసిన ప్రాంతం పటిష్టతను నియంత్రించడం, రిపేర్లు మరియు వాహనాల రాకపోకలతో దెబ్బతినకుండా జాత్రలు తీసుకోవాలి.

   బి) అవసరానుగుణంగా లీచీట్ సేకరణ విధానం నియంత్రించాలి.

   సి) నేలపూడిక లోపల చుట్టూరా గ్రౌండ్‌వాటర్ నియంత్రించాలి.

   డి) నేలపూడికగ్యాస్ సేకరణ ఉన్నతస్థాయి పని, నియంత్రణ చేపట్టాలి.
2. నేలపూడికస్థలం మూసేసిన తర్వాత పదిహేనేళ్లు నియంత్రణ అనంతరం ఆ స్థలం జనావాసాల ఏర్పాటుకు ఉపయో గించాలి. అలాగాకుంటే, గ్యాస్ విడుదల కావడంలేదన్నది లీచెట్ నాణ్యత విశ్లేషణ, నేల సుస్థిరత స్థిరపరచుకోవాలి.

ఐ. **కొండప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లకు ప్రమాణాలు :** కొండలమీదున్న నగరాలు, పట్టణాల ఘన వ్యర్థాలు తొలగించేందుకు ఒక ప్రత్యేకవిధానాన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా రాష్ట్ర కాలుష్య నియంత్రణ కమిటీ అనుమతితో స్థానికసంస్థలు చేపట్టాలి. బయోడిగ్రేడబుల్‌కాని, రీసైకిల్ చేయగల పదార్థాలను నిల్వచేయాలి.జడమైన నాశనం కానీ వ్యర్థాల్ని రోడ్లు వేయడానికి లేదా కొండప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులకు ఉపయోగించవచ్చు. కొండప్రాంతాల్లో తగిన స్థలం లభ్యం కానప్పుడు రోడ్లు వేయడానికి ఉపకరించని వ్యర్థాన్ని చదును ప్రాంతాల్లో పడేయాలి.

జె. **పాత డంప్‌ల పునరుద్ధరణ మరియు మూసివేత :** ఘనపదార్థవ్యర్థాల డంప్ పూర్తిగా నిండుకున్నప్పుడు లేదా కొత్తవి ఏర్పాటు చేసిన తర్వాత అదనంగా వ్యర్థాల్ని నింపడానికి వీలులేని డంప్‌ని ఈ క్రింది ఏర్పాట్లు పరిశీలించిన తర్వాత

మూసివేయాలి..

1. బయోమైనింగ్ ద్వారా వ్యర్థాల్ని తగ్గిస్తూ, కొత్త నేలపూడికలో లేదా కింద 2లో సూచించిన మూసివేత ఏర్పాటు చేసిన తర్వాత వ్యర్థాల ప్రాసెసింగ్ చేపట్టాలి.
2. ఘనపదార్థవ్యర్థాలలో మూసివేత లేదా ఘనపదార్థవ్యర్థాల మూసివేతను జియోమెంబ్రేన్ ద్వారా పటిష్టపరచడంద్వారా సేకరణ మరియు మంటపెట్టడం/ గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉపయోగం చేపట్టవచ్చు.
3. 2లో పేర్కొన్న విధంగా అదనంగా మూసివేత చర్యలు (ఇతర వండ్రు మట్టి లేదా గుళకరాళ్ల మట్టిలో) అనగా కటాఫ్ గోడలు,పంపుచేయడానికి, కాలుష్యభరిత నీటిని ట్రీట్ చేయడానికి బావులు తవ్వాకం.
4. పర్యావరణం పై దుష్ప్రభవాన్ని తగ్గించేందుకు అంగీకారయోగ్యమైన ఏదైనా ఇతర పద్ధతి.

## షెడ్యూల్ – 2

## (16(1), (b),(e),16(4) చూడండి)

## ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్ మరియు ట్రీట్‌మెంట్ ప్రమాణాలు

ఎ. **కంపోస్టింగ్ స్థాయిలు:** ఘనపదార్థవ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల్లో,కంపోస్టింగ్ బయోడిగ్రేడబుల్‌వ్యర్థాల ప్రాసిసింగ్ సాంకేతికతల్లో ఒకటి. కంపోస్ట్‌ప్లాంట్ నుంచీ కాలుష్యం నిలువరించడానికి ఈ క్రిందివి పాటించాలి..

ఎ) ప్రాసెసింగ్ స్థలానికి వచ్చే సేంద్రియ వ్యర్థాన్ని ప్రాసిసింగ్‌కి ముందు ఎంతో జాగ్రత్తగా నిల్వచేయడాలి. వీలయినంత మేరకు వ్యర్థాల నిల్వప్రాంతాన్ని కప్పి ఉంచాలి. ఇటువంటి నిల్వను బహిరంగ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తే, లీచియెట్ సేకరణ వసతి, మరియు నేలమీద పారే నీరు లీచెట్ ట్రీట్‌మెంట్‌కి వెళ్లే కాల్వల్లో చేరేట్టు చేసే సౌకర్యంతోపాటు చొరబాటుకు వీలు కల్పించని బేస్ ఉండాలి.

బి) దుర్వాసన,ఈగలు, చుంచులు, పక్షులరొద మరియు అగ్నిప్రమాదపరిస్థితుల ముందు జాగ్రత్తలు తీసుకోవాలి;

సి) ప్లాంట్ ఆగిపోతే లేదా మరమ్మత్తుకు లోనయితే వ్యర్థాలను తీసుకోవడం నిలిపివేసి,తాత్కాలిక నేలపూడిక స్థలానికి ఈ వ్యర్థాల్ని తరలించాలి. ప్లాంట్ తిరిగి ఆరంభమయినప్పుడు ఈ వ్యర్థాల్ని తిరిగి రీప్రాసెస్ చేయాలి.

డి) ప్రాసెస్‌కు ముందు, తర్వాత వదిలేసిన వ్యర్థాలు ప్రాసిసింగ్ వసతి నుంచి తొలగించేయాలి, స్థలంలో పేరుకుపోకుండా చూడాలి. రీసైకిల్‌కి వీలయినవి తగిన కొనుగోలుదారుని ద్వారా వెళ్లాలి. రీసైక్లింగ్‌కి వీలుగాని అధిక క్లోరోపిక్ భాగాలు వేరుచేసే ఇంధనవ్యర్థాల్లోకి పంపాలి లేదా ఆర్‌డిఎఫ్ ఉత్పత్తులకు సిమెంట్‌ప్లాంట్‌లో కోప్రాసిసింగ్‌కి లేదా థర్మల్‌పవర్ ప్లాంట్‌కి పంపాలి. అన్నివిధాలా పనికిరాని చెత్తను ల్యాండ్‌ఫిల్ స్థలాలకు పంపాలి.

ఇ) విండ్‌రో ప్రాంతానికి నీరు చొరబడలేని బేస్ ఏర్పాటు చేయాలి. ఇటువంటి బేస్ కాంక్రీట్ లేదా 50 సెం.మీ మందం గల కంపాక్ట్, $10^{-7}$ సెం.మీ./సెకండు తక్కువవున్న పర్మియబిలిటీ కోఫిషియంట్ కలిగిన మట్టితో చేయాలి. 1 నుంచి 2 శాతం వాలు ఉండేట్టు బేస్ నిర్మించాలి. దానిచుట్టూ నేలమీంచీ జారే వ్యర్థాలు, లీచెట్స్ సేకరణకు వీలుగా కాలువవరుస ఉండాలి.

ఎఫ్) అక్కడి గాలి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తుండాలి. ప్రాసెసింగ్ స్థలం సరిహద్దు వైపు క్రింది దిశగా గాలితో వాసన వచ్చే పరిస్థితిని నిరంతరం నియంత్రించాలి.

జి) తేమ నియంత్రణకు లీచెట్‌ను కంపోస్ట్ ప్లాంట్‌లోకి రీసర్క్యులేట్ చేయాలి.

హెచ్) చివరగా ఉత్పత్తయ్యే కంపోస్ట్ ప్రమాణాలు ఫెర్టిలైజర్‌కంట్రోల్ ఆర్డర్ ఆదేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉం డేట్టు ఎప్పటికప్పుడు పరిశీలించాలి.

ఐ. కంపోస్ట్‌ను సురక్షితంగా ఉపయోగించడానికి ఈ క్రింది కంపోస్ట్ నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండాలి.

| పరామితులు | ఆర్గానిక్ కంపోస్ట్ (ఎఫ్‌సిఓ 2009) | ఫాస్ఫేట్‌రిచ్ ఆర్గానిక్ మెన్యూర్ (ఎఫ్‌సిఓ 2013) |
|---|---|---|
| (1) | (2) | (3) |
| ఆర్సెనిక్ (మి.గ్రా/కేజి) | 10.00 | 10.00 |
| కాడ్మియమ్ (మి.గ్రా/కేజి) | 5.00 | 5.00 |
| క్రోమియమ్ (మి.గ్రా/కేజి) | 50.00 | 50.00 |
| రాగి (మి.గ్రా/కేజి) | 300.00 | 300.00 |
| లెడ్ (మి.గ్రా/కేజి) | 100.00 | 100.00 |
| మెర్క్యురీ (మి.గ్రా/కేజి) | 0.15 | 0.15 |
| నికెల్ (మి.గ్రా/కేజి) | 50.00 | 50.00 |
| జింక్ (మి.గ్రా/కేజి) | 1000.00 | 1000.00 |
| C/N నిష్పత్తి | 20 కంటే తక్కువ | 20:1 కంటే తక్కువ |
| pH | 6.5–7.5 | (1:5 సొల్యూషన్) అత్యధికం 6.7 |
| తేమ, బరువు ప్రకారం శాతం, అత్యధికం | 15.0–25.0 | 25.0 |
| స్థూలసాంద్రత (జి/ ఘ.మీ.) | 1.0 కంటే తక్కువ | 1.6 కంటే తక్కువ |
| మొత్తం ఆర్గానిక్ కార్బన్ | 12.0 | 7.9 |
| బరువుపరంగా కనీస శాతం | | |
| మొత్తం నైట్రోజెన్ (N వలె) | 0.8 | 0.4 |
| బరువుపరంగా కనీస శాతం | | |
| మొత్తం ఫాస్ఫేట్ ($P_2O_5$ వలె) | 0.4 | 10.4 |
| బరువుపరంగా కనీస శాతం | | |
| మొత్తం పొటాషియం ($K_2O$ వలె) బరువుపరంగా కనీస శాతం | 0.4 | - |
| రంగు | ముదురు గోధుమనుంచి నలుపు | |
| వాసన | దుర్వాసన లేదు | - |
| పార్టికల్ సైజు | కనీసం 90శాతం మెటీరియల్ 4.0ఎంఎం ఐఎస్ సీవ్ ద్వారా పోవాలి | కనీసం 90శాతం మెటీరియల్ 4.0ఎంఎం ఐఎస్ సీవ్ ద్వారా పోవాలి |
| కండెక్టవిటీ(డిఎస్ఎం-1 వలె) ఇంతకు మించకుండా | 4.0 | 8.2 |

* పైన పేర్కొన్న కాన్సన్‌ట్రేషన్ పరిమితి దాటే కంపోస్ట్(చివరి ఉత్పత్తి) ఆహార పంటలకు ఉపయోగించరాదు. అయితే ఆహార పంటల ఉత్పత్తికి మినహా ఇతర అవసరాలకు ఉపయోగించవచ్చు.

**బి. ట్రీట్ అయిన లీచట్స్‌కి ప్రమాణం: ట్రీట్ చేయబడిన తొలగించే లీచట్స్ క్రింద పేర్కొన్న ప్రమాణాలు ఉండాలి..**

| వ.సం. | పరామితి | ప్రమాణాలు (విరగడ చేసే పద్ధతి) | | |
|---|---|---|---|---|
| | | ఇన్‌లాండ్ సర్ఫేస్ నీరు | పబ్లిక్ సీవర్స్ | ల్యాండ్ డిస్పోజల్ |
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | వదిలేయబడిన ఘనపదార్థాల అధికంగా మి.గ్రా/లీ, | 100 | 600 | 200 |
| 2. | కరిగిన ఘనపదార్థాలు(ఇనార్గానిక్)అధికంగామి.గ్రా/లీ | 2100 | 2100 | 2100 |
| 3. | pH విలువ | 5.5-9.0 | 5.5-9.0 | 5.5 -9.0 |
| 4. | అమోనికల్ నైట్రోజెన్(N వలె) అధికంగా మి.గ్రా/లీ | 50 | 50 | - |
| 5. | మొత్తం జెల్‌దాల్ నైట్రోజెన్(N వలె) అధికంగా మి.గ్రా/లీ | 100 | - | - |
| 6. | బయోకెమికల్ ఆక్సిజెన్ డిమాండ్ (3రోజులు 27 డిగ్రీల సెల్సియస్ వద్ద) అధికంగా మి.గ్రా/లీ | 30 | 350 | 100 |
| 7. | రసాయిన ఆక్సిజెన్ డిమాండ్, అధికంగా మి.గ్రా/లీ | 250 | - | - |
| 8. | ఆర్సెనిక్ (As వలె), అత్యధికంగా మి.గ్రా/లీ | 0.2 | 0.2 | 0.2 |
| 9. | మెర్క్యురీ (Hg వలె) అధికంగా మి.గ్రా/లీ | 00.1 | 00.1 | - |
| 10. | లెడ్ (Pb వలె) అధికంగాఎం/ఎల్ | 0.1 | 1.0 | - |
| 11. | కాడ్మిమమ్ (Cd వలె) అధికంగా మి.గ్రా/లీ | 2.0 | 1.0 | - |
| 12. | మొత్తం క్రోమియం(Cr వలె)అధికంగా మి.గ్రా/లీ | 2.0 | 2.0 | - |
| 13. | రాగి(Cu వలె) అధికంగా మి.గ్రా/లీ | 3.0 | 3.0 | - |
| 14. | జింక్ (Zn వలె)అధికంగా మి.గ్రా/లీ | 5.0 | 15 | - |
| 15. | నికెల్(Ni వలె)అధికంగా మి.గ్రా/లీ | 3.0 | 3.0 | - |
| 16. | సైనైడ్ (CN వలె)అధికంగా మి.గ్రా/లీ | 0.2 | 0.2 | 0.2 |
| 17. | క్లోరైడ్ (Cl వలె)అధికంగా మి.గ్రా/లీ | 1000 | 1000 | 600 |
| 18. | ఫ్లోరైడ్ (Fl వలె)అధికంగా మి.గ్రా/లీ | 2.0 | 1.5 | - |
| 19. | ఫెనోలిక్ కాంపౌండ్స్ ($C_6H_5OH$) అధికంగా మి.గ్రా/లీ | 1.0 | 5.0 | - |

సూచన: ట్రీట్ చేసిన లీచెట్స్‌ను నేలమీద పారే నీటిలోకి వదిలేప్పుడు, వదిలేసిన లీచెట్స్ పరిమాణం మరియు నీటిలో కరిగిన నీళ్ల పరిమాణం ఎంతో అన్నవాటికి ప్రాధాన్యతనీయాలి.

**సి. ఇన్సినిరేషన్‌కి స్థాయిలు:** భారీవ్యర్థాల ట్రీట్‌మెంట్/ తొలగించే వసతిలో ఇన్సిరేటర్లు/థర్మల్ సాంకేతికతల నుంచి వెలు వడే

వాటి స్థాయిలు ఈ క్రింది విధంగా ఉండాలి.

| పరామితి | ఉద్గారాల ప్రమాణాలు | |
|---|---|---|
| (1) | (2) | (3) |
| ధూళికణాలు | 50 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| HCL | 50 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| $SO_2$ | 200 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| CO | 100 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| | 50 $mg/Nm^3$ | రోజూవారీ సుమారు విలువ |
| మొత్తం ఆర్గానిక్ కార్బన్ | 20 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| HF | 4 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| $NO_X$/ NO మరియు $NO_2$, $NO_2$గా పేర్కొనబడినది) | 400 $mg/Nm^3$ | ప్రతీ అరగంటకి సగటు విలువ ప్రమాణాం |
| మొత్తం డయాక్సైడ్‌లు | | |
| మరియు ఫురాన్‌లు | 0.1 $ngTEQ/Nm^3$ | 6-8 గంటల శాంపిలింగ్ ప్రమాణం. టాక్సిక్ సమానతవిలువల కోసం సంబంధింత 17 కాంజినెర్స్ కొరకు దయచేసి మార్గదర్శకాలు చూడండి. |
| Cd+Tu+ వాటి సంయోగపదార్థాలు | 0.05 $mg/Nm^3$ | 30 నిమిషాలు మరియు 8 గంటల మధ్య ఏ సమయంలోనైనా శాంపిల్ తీయడానికి స్థాయి రిఫర్ చేయండి. |
| Hg మరియు దాని సంయోగపదార్థాలు | 0.05 $mg/Nm^3$ | 30 నిమిషాలు మరియు 8 గంటల మధ్య ఏ సమయంలోనైనా శాంపిల్ తీయడానికి స్థాయి రిఫర్ చేయండి. |
| Sb+As+Pb+Cr+Co+Cu+ Mn+Ni+U+ వాటి సమ్మేళనాలు | 0.5 $mg/Nm^3$ | 30 నిమిషాలు మరియు 8 గంటల మధ్య ఏ సమయంలోనైనా శాంపిల్ తీయడానికి స్థాయి రిఫర్ చేయండి. |
| గమనిక : అన్ని విలువలు డ్రైబేసిస్ పై 11 % ఆక్సిజన్‌కు సరిచేయబడ్డాయి. | | |

సూచన: ఎ) పై పేర్కొన్న ఎమిషన్స్ పరిమితుల సాధనకు తగిన విధంగా రూపొందించిన కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటుచేయాలి లేదా ఇన్సిలేటర్లకు రెట్రోఫిట్ చేయాలి.

బి) కాల్చేయవలసిన వ్యర్థాల్ని ఎటువంటి క్లోరినేట్‌తో క్రిమిసంహారాలతో రసాయినకంగా ట్రీట్ చేయరాదు

సి) క్లోరినేట్ చేయబడిన ప్లాస్టిక్‌లకు రెండేళ్లలోగా ఇన్‌సిరేషన్ తొలగించాలి.

డి) ప్రమాదకర వ్యర్థాల(యాజమాన్యం,నియంత్రణ, సరిహద్దు దాటే కదలిక) నిబంధనలు, 2008లో పేర్కొన్న పరిమితులు దాటి కాలినధూళిలో విషపూరిత మెటల్స్ కాన్సన్‌ట్రేషన్ అధికంగా ఉంటే ఆ ధూళిని ప్రమాదకర వ్యర్థాల ట్రీట్‌మెంట్, నిల్వ మరియు తొలగించే స్థలానికి తరలించాలి.

ఇ) ఎల్‌డిఓ, ఎల్‌ఎస్‌హెచ్‌ఎస్, డీజిల్, బయోమాస్, బొగ్గు, ఎల్‌ఎన్‌జి మరియు ఆర్‌డిఎఫ్ మరియు బయోగ్యాస్‌వంటి తక్కువస్థాయి సల్ఫంగల పదార్థాలు మాత్రమే ఇన్సినిరేటర్లకు ఇంధనంగా ఉపయోగపడతాయి.

ఎఫ్) ట్రైల్‌గ్యాస్‌లో $CO_2$ స్థాయి 7 శాతం మించి ఉండరాదు.

జి) రెండవశ్రేణి దహనగదిలో కనీసం 950 డిగ్రీలసెల్సియస్ ఉష్ణోగ్రత సాధించేందుకు రెండూగదుల ఇన్సినరేటర్ లో ఏర్పాట్లుచేయాలి; మరియు రెండవ దహనగదిలో గ్యాస్ ఉండే సమయం రెండు సెకనులకంటే తక్కువ కాకుండా ఉండాలి.

హెచ్) స్లాగ్ ,అడుగునున్న ధూళిలో మొత్తం ఆర్గానిక్ కార్బన్ (టీఓసి) కంటెంట్ 3 % ఉండేట్టుగా, దహనాంతర నష్టం పొడి బరువులొ 5 % కంటే తక్కువ ఉండేలా ఇన్సినిరేషన్ ప్లాంట్లులో ఉష్ణోగ్రత,రిటెన్షన్ సమయం,టర్బులెన్స్ సాధించాలి(కంబుషన్ ఛాంబర్లు).

ఐ) సిపిసిబి ఎప్పటికప్పుడు జారీచేసే ఆదేశాలననుసరించి ప్రాసిసింగ్ స్థలాల నుంచి వచ్చే వాసనను నియంత్రించాలి.

## ఫారమ్ 1

**(15(Y) 16(1) (C), 21(3) నిబంధన చూడండి)**

**ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్/రీసైక్లింగ్/ విరగడ ఆథరైజేషన్‌కు,ఘనపదార్థ వ్యర్థాల యాజమాన్య నిబంధనలమేరకు దరఖాస్తు.**

మెంబర్ సెక్రటరీ, రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు, కాలుష్య నియంత్రణ కమిటీ ............ గారికి .

అయ్యా,

నేను/మేము ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్, రీసైక్లింగ్ మరియు డిస్పోజల్, ట్రీట్‌మెంట్ చేయడానికి ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య నిబంధనలు, 2016, క్రింద ఆథరైజేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నాము.

| | | |
|---|---|---|
| 1. | వసతి నిర్వాహకుని పేరు, వారిచే ఏర్పాటయిన స్థానిక సంస్థ/ఏజెన్సీ పేరు: | |
| 2. | ఉత్తరప్రత్యుత్తరాలకు చిరునామా,టెలిఫోన్ నెం. ఫ్యాక్స్ నెం. ఇ-మెయిల్ : | |
| 3. | నోడల్ అధికారి మరియు హోదా (ప్రాసిసింగ్/ట్రీట్‌మెంట్ లేదా తొలగించే వసతి నిర్వహించే బాధ్యతచేపట్టే ఏజెన్సీ లేదా స్థానిక సంస్థ అధికారిగా నియమించిన అధికారి) | |
| 4. | ప్రాసెసింగ్ వసతి ఏర్పాటు, కార్యకలాపాలకు అవసరమైన ఆథరైజేషన్ | వ్యర్థాల ప్రాసిసింగ్,రీసైక్లింగ్, ట్రీట్ మెంట్ ల్యాండ్‌ఫిల్‌లో తొలగింపు. |
| 5. | డాక్యుమెంట్లు కాపీలు జతచేయండి..<br>స్థలం క్లియరెన్స్ (స్థానిక సంస్థ)<br>ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ప్రూఫ్<br>ఏర్పాటుకు అనుమతి.<br>నిర్వహించే ఏజెన్సీ మున్సిపల్ అథారిటీ మధ్య ఒప్పందం<br>ప్రాజెక్టుపై పెట్టుబడి మరియు ఆశించిన లబ్ధి | |
| 6. | **ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్/రీసైక్లింగ్/ ట్రీట్‌మెంట్ :**<br>1. రోజుకి ప్రాసిస్ చేయవలసిన మొత్తం వ్యర్థాల పరిమాణం :<br>రీసైకిల్ చేయవలసిన వ్యర్థాల పరిమాణం<br>ట్రీట్‌మెంట్ చేయవలసిన వ్యర్థాల పరిమాణం<br>2. ప్రాసిస్‌చేసిన వ్యర్థాల ఉపయోగ కార్యక్రమం (ఉతపత్తి ఉపయోగం)<br>3. డిస్పోజల్ విధానం (వివరాలు జతచేయండి) | |

| | | |
|---|---|---|
| | మలినద్రావణాల పరిమాణం(లీచెట్)<br>టీచెట్స్ ట్రీట్‌మెంట్‌కి సాంకేతికత<br>4. పర్యావరణ కాలుష్యనియంత్రణ,<br>నివారణకు తీసుఉనే జాగ్రత్త చర్యలు | |
| | 5. ప్లాంట్ లో పనిచేసే కార్మికుల సంరక్షణ చర్యలు.<br>6. భారీ వ్యర్థాల ప్రాసిసింగ్/రీసైక్లిగ్/ట్రీట్‌మెంట్/డిస్పొజల్<br>వసతుల వివరాలు (జతచేయండి) | |
| **7.** | **ఘన వ్యర్థాల డిస్పోజల్ :**<br>గుర్తించిన డిస్పోజల్ స్థలాల సంఖ్య<br>రోజుకి డిస్పజ్ చేసే వ్యర్థాల పరిమాణం<br>స్థలం ఎంపికకు చేసట్టిన విధానం లేదా అర్హతల<br>వివరాలు (జతచేయండి)<br>ఉపయోగంలో ఉన్న ప్రస్తుత స్థలం వివరాలు<br>ల్యాండ్‌ఫిలింగ్ విధానం, పనిచేసే పద్ధతి వివరాలు<br>పర్యావరణ కాలుష్య నియంత్రణకు తీసుకున్న చర్యలు | |
| 8. | యితర సమాచారం ఉంటే... | |

తేదీ: సంతకం

స్థలం: హెూదా.

....

**ఫారమ్ – 2**

**(16 (1) (ఇ) నిబంధన చూడండి)**

**ఆథరైజేషన్ జారీ చేసేందుకు ఫార్మాట్**

ఫైల్ నెం ______________

తేదీ : __________________

**ఆథరైజేషన్ నెం.** ____________________

గారికి,

రిఫెరెన్స్ : మీ దరఖాస్తు నెంబర్ .................... తేదీ..................

రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు/ కాలుష్యనియంత్రణ కమిటీ, ప్రతిపాదన ? పరిశీలించిన తర్వాత, యిందుమూలముగా ........................ చోట కార్యాలయంగల ........................కి అధికారం ఇవ్వబడినది. ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్, రీసైక్లింగ్, ట్రీట్‌మెంట్ మరియు తొలగింపు వసతి కార్యాకలాపాలు సాగించేందుకు అధికారం ఇవ్వబడింది.

క్రింద పేర్కొన్న నియమనిబంధనలకు అనుగుణంగా మరియు షెడ్యూల్ 1, 2 లలోని నిబంధనలక్రింద ప్రత్యేకించి పేర్కొన్న షరతులకులోబడి అధికారం చెల్లుబాటవుతుంది.

................రాష్ట్రం కాలుష్యనియంత్రణ బోర్డు/కమిటీ..................కేంద్ర పాలితప్రాంతం, ఏ సమయంలోనయినా, ఆథరైజేషన్‌కు సంబంధించి అమలుకాగల అంశాలను తిరిగి అమలు చేయవచ్చు, మరియు ఆ అంశాన్ని వ్రాతపూర్వకం గానూ తెలియజస్థారు.

ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం నిబంధనలు, 2016ని ఉల్లంఘించినవారు, పర్యావరణ (సంరక్షణ)చట్టం 1986 (1986లో

29) లో పేర్కొన్న పీనల్ ప్రొవిజన్ క్రింద శిక్షకు అర్హులవుతారు.

తేదీ: (మెంబర్ సెక్రటరీ)

స్థలం : కేంద్రపాలితప్రాంత రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు/కమిటీ

(సంతకం, హోదా)

.....

## ఫారమ్ – 3

**(19(6) 24(1) నిబంధన చూడండి)**

**వసతి నిర్వాహకులు, స్థానికసంస్థకు అందజేసే వార్షిక నివేదిక విధాన దరఖాస్తు**

| | | |
|---|---|---|
| 1. | నగర/ పట్టణం మరియు రాష్ట్రం పేరు | |
| 2. | జనాభా | |
| 3. | చ.కి.మీ.లలో వైశాల్యం | |
| 4. | స్థానిక సంస్థ పేరు మరియు చిరునామా<br>టెలిఫోన్ నెం.<br>ఫ్యాక్స్ నెం.<br>ఇ–మెయిల్: | |
| 5. | వసతి నిర్వాహకుని పేరు మరియు చిరునామా | |
| 6. | వసతి ఇన్‌ఛార్జ్ అధికారి పేరు<br>ఫోన్ నెం.<br>ఫ్యాక్స్ నెం.<br>ఇ–మెయిల్ : | |
| 7. | నగరం/పట్ణంలో నివాసాల సంఖ్య<br>నగరంలో ఆవాసంగాని ప్రాంగణాల సంఖ్య<br>నగరం/పట్టణంలో ఎన్నికలు/పాలనా వార్డుల సంఖ్య | |
| 8. | ఘనపదార్థవ్యర్థాల పరిమాణం | |
| | స్థానిక సంస్థ ప్రాంతంలో రోజుకి మెట్రిక్ టన్నుల్లో | /టిపిడి |
| | ఉత్పన్నమయ్యే ఘనపదార్థవ్యర్థాల సుమారు పరిమాణం | |
| | రోజుకి సేకరించే ఘనపదార్థవ్యర్థాల పరిమాణం | /టిపిడి |
| | రోజుకి తలసరి వ్యర్థాల సేకరణ | మి.గ్రా./రోజుకి |
| | ప్రాసెస్ చేసే ఘనపదార్థవ్యర్థాల పరిమాణం | /టిపిడి |
| | నేలపూడిక వ్యర్థాలు తొలగించే ఘనపదార్థవ్యర్థాల పరిమాణం | /టిపిడి |
| 9. | ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యం (ఎస్.డబ్ల్యు .ఎం) సేవల స్థాయి | |
| | సోర్స్‌వద్ద వ్యర్థాల వేరుచేయడం మరియు నిల్వచేయడం<br>సోర్స్‌వద్ద భారీవ్యర్థాల్ని గృహ/వాణిజ్య/సంస్థల చెత్తబుట్టలవద్ద<br>నిల్వచేస్తున్నారా. అవును అయితే,<br>సోర్స్‌వద్ద చెత్తబుట్టలలోనే వ్యర్థాలను నిల్వచేస్తు్న గృహాల శాతం | <br><br>అవును/ లేదు<br>% |

| | | |
|---|---|---|
| | వాణిజ్య/సంస్థల చెత్తబుట్టల్లో చెత్తను నిల్వ చేస్తున్న గృహేతర ప్రాంగణాల శాతం | % |
| | వీధుల్లోకి చెత్త వేస్తున్న గృహాల శాతం | % |
| | ఘనపదార్థవ్యర్థాలను వీధుల్లో పడేస్తున్న గృహేతర ప్రాంగణాల శాతం | % |
| | ఘనపదార్థవ్యర్థాలను సోర్స్‌వద్ద విడదీసి నిల్వచేస్తున్నారా | అవును/ లేదు |
| | అవును అయితే, సోర్స్‌వద్దే వ్యర్థాల్ని వేస్తున్న ప్రాంగణాల శాతం | % |
| | ఇంటింటి నుంచి సేకరిస్తున్న భారీ వ్యర్థాలు : | |
| | నగరం/పట్టణంలో ఇంటింటికీ తిరిగి భారీవ్యర్థాలు సేకరిస్తున్నారా | అవును/ లేదు |
| | అవును అయితే, | |
| | ఇంటింటి నుంచి భారీవ్యర్థాలు సేకరిస్తున్న వార్డుల సంఖ్య : | |
| | గృహాల సంఖ్య : | |
| | కవర్‌చేసిన వాణిజ్యసంస్థలు, హొటళ్లు, రెస్టారెంట్లు, విద్యాసంస్థలు, సంఖ్య : | |
| | కార్యాలయాలు మొదలైన నివాసేతర ప్రాంగణాలు | |
| | ఈ క్రిందివాటి ద్వారా ఇంటింటికీ తిరిగి నివాస | |
| | మరియు నివాసేతరద ప్రాంగణాల్లో | |
| | చెత్త సేకరణ శాతం : | % |
| | మోటార్ వాహనాలు : | % |
| | కంటైనర్‌తో కూడిన త్రిచక్రవాహనం/ | |
| | చేత్తోలాగే బండి ద్వారా : | % |
| | యితర వాహనాలద్వారా : | % |
| | అలాగాకుంటే, సేకరణకు జరిపిన ప్రాథమిక విధానం | |
| | వీధులు చిమ్మటం | |
| | నగరంలో శుభ్రపరచవలసిన రోడ్లు,వీధులు,సందుల పొడవు | కి.మీ. |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | వీధులు చిమ్మడం ఎన్ని పర్యాయాలు చేపడతారు | ఫ్రీక్వెన్సీ | రోజు | రోజు మార్చి రోజు | వారానికి రెండు సార్లు | అప్పుడపుడు |
| | | కవర్ చేసిన జనాభా % | | | | |

| | | |
|---|---|---|
| | ఉపయోగించే పరికరాలు | |
| | మనుషులతో చిమ్మించడం : | % |
| | యంత్రాలసాయంతో చిమ్మడం : | % |
| | పారిశుధ్యకార్మికులు పొడుగుచీపుర్లు వాడుతున్నారా : | అవును/ లేదు |
| | వ్యర్థాల సేకరణ కార్మికునికి త్రిచక్రవాహనం/బండి | |

| | | | |
|---|---|---|---|
| | యిస్తున్నారా | అవును/ లేదు | |
| | బండిలేదా త్రిచక్రవాహనానికి కంటైనర్ ఉందా | అవును/ లేదు | |
| | చెత్తసేకరించే పరికరాలు సేకరణ/స్టోరేజ్ కంటైనర్లతో కలిపి ఉన్నాయా | అవును/ లేదు | |
| | రెండవశ్రేణి వ్యర్థాల నిల్వ వసతులు | | |
| | నగరంలో/పట్టణంలో వ్యర్థాలస్టోర్ డిపోల సంఖ్య మరియు రకం | ఘ.మీ. లో కెపాసిటీ | |
| | బహిరంగ వ్యర్థాల స్టోరేజ్ స్థలాలు<br>మేషినరీ<br>సిమెంట్ కాంక్రిట్ సిలెండర్లు<br>దహలావో/మూతవేసిన గదులు/ ప్రాంతం<br>మూత పెట్టిన మెటల్/ప్లాస్టిక్ కంటేనర్లు<br>1–2 ఘ.మీ. వరకూ ఉన్న చెత్తడబ్బాలు & 2–5 ఘ.మీ. వరకూ ఉన్న చెత్తడబ్బాలు<br>5 ఘ.మీ. కంటే పెద్ద చెత్త డబ్బాలు<br>చెత్తడబ్బాలు లేని నగరం | | |
| | చెత్త డబ్బా / జనాభా నిష్పత్తి :<br>వార్డులవారీగా చెత్త నిల్వల డిపోలు (కలిగి ఉన్నవి) :<br>వార్డు నెం:<br>ప్రాంతం :<br>జనాభా :<br>చెత్తబుట్టల సంఖ్య :<br>ఉన్న మొత్తం చెత్తబుట్టలు : | | |
| | వ్యర్థాల నిల్వల వసతిలో మొత్తం నిల్వచేయగల వ్యర్థాల క్యూబిక్ మీటర్లలో : | | |
| | వ్యర్థాల నిల్వల డిపోలో రోజు వాస్తవంగా నిల్వచేసే మొత్తం చెత్త : | | |
| | డిపోనుంచి చెత్తను సేకరించే ఫ్రీక్వెన్సీ<br>పూర్తిగా సేకరించిన చెత్త బుట్టల సంఖ్య | ఫ్రీక్వెన్సీ | చెత్తబుట్టల సంఖ్య |
| | | రోజూ | |
| | | రోజుమార్చిరోజు | |
| | | వారానికి రెండుసార్లు | |
| | | వారానికొకసారి | |
| | | అప్పుడప్పుడు | |
| | నిల్వచేసే డిపోలో వేరేచేసే చెత్త నిల్వచేయడానికి ఆకుపచ్చ, నీలం,నలుపు డబ్బాలు ఉన్నాయా ? | అవును/ లేవు<br>(ఉంటే వివరాలివ్వండి)<br>ఆకుపచ్చడబ్బాల సంఖ్య:<br>నీలం డబ్బాల సంఖ్య :<br>నల్లడబ్బాల సంఖ్య : | |
| | డిపోల నుంచీ భారీవ్యర్థాలను ఎత్తేస్తున్నది మనుషులతోనా/ మెకానికల్‌గానా శాతం ఇవ్వండి | మనుషులు ఎత్తే భారీవ్యర్థాల (%) | % |
| | | మెకానికల్‌గా ఎత్తే వ్యర్థాలు (%) | % |
| | ఒక వేళ మెకానికల్ అయితే ఏ పద్ధతో చెప్పండి | ఫ్రంట్ ఎండ్ లోడర్స్ / టాప్ లోడర్స్ | |

| | | | |
|---|---|---|---|
| | ఇంటింటి చెత్తను సేకరించి ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కి నేరుగా తరలిస్తున్నారా ? | | అవును/ లేదు<br>(అవునయితే వివరించండి) |
| | రోజుకి రవాణా చేస్తున్న చెత్త<br>ఉపయోగించిన వాహనాల రకం/సంఖ్య (టిక్‌చేయండి లేదా జతచేయండి) | | ట్రిప్పుల సంఖ్య :<br>రవాణాచేసిన వ్యర్థం : |
| | జంతువులులాగే బండ్లు<br><br>ట్రాక్టర్లు<br>టిప్పింగ్‌కాని ట్రక్కులు<br>టిప్పింగ్ అయే ట్రక్కు<br>డంపర్ ప్లేసర్లు<br>మిగులు సేకరణలు<br>కంపాక్టర్లు<br>యితరములు<br>జెసిబి<br>లోడర్ | | |
| | వ్యర్థాల రవాణా ఫ్రీక్వెన్సీ | ఫ్రీక్వెన్సీ<br>రోజూ<br>రోజు మార్చి రోజు<br>వారానికి రెండు సార్లు<br>వారానికి ఒకసారి<br>అప్పుడప్పుడు | వ్యర్థాల రవాణా (శాతం) |
| | ప్రతీరోజూ రవాణాచేసిన వ్యర్థాల పరిమాణం | | /టిపిడి |
| | ప్రతీరోజు రవాణా అవుతున్న మొత్తం చెత్త శాతం | | % |
| | ఉపయోగించిన వ్యర్థాల ట్రీట్‌మెంట్ సాంకేతికత | | |
| | ఘనపదార్థవ్యర్థాలు ప్రాసిస్ అవుతున్నాయా | | అవును/ లేదు |
| | అవును అయితే, రోజూ ప్రాసిస్ అవుతున్న వ్యర్థాల పరిమాణం | | /టిపిడి |
| | వ్యర్థాల ప్రాసిసింగ్‌కు స్థానికసంస్థలకు లభించే భూమి(లు)(హెక్టార్లలో) | | |
| | వ్యర్థాల ప్రాసిసింగ్‌కు ప్రస్తుతం ఉపయోగిస్తున్న భూమి | | |
| | ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్‌కి ప్రస్తుతం నడుస్తున్న కేంద్రాలు / వసతులు | | |
| | ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్‌కి నిర్మాణంలో ఉన్న వసతి | | |
| | నగరం/పట్టణం సరిహద్దుకు ప్రాసిసింగ్ స్థలం ఉన్న దూరం | | |
| | అమలుచేస్తున్న సాంకేతికత వివరాలు | | |
| | కంపోస్టింగ్ | ప్రాసెస్ చేసిన ముడిసరుకు పరిమాణం | |

| | | |
|---|---|---|
| | | చివరగా ఉత్పత్తయిన వస్తువుల పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడిక అయిన మిగులు వ్యర్ధ పరిమాణం |
| | వెర్మి కంపోస్టింగ్ | ప్రాసెస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయిన వస్తువుల పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడిక అయిన మిగులు వ్యర్ధ పరిమాణం |
| | బయోమిథినేషన్ | ప్రాసెస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయిన వస్తువుల పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడిక అయిన మిగులు వ్యర్ధ పరిమాణం |
| | వ్యర్థం నుంచి తీసిన ఫ్యూయెల్ | ప్రాసెస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయిన వస్తువుల పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడిక అయిన మిగులు వ్యర్ధ పరిమాణం |
| | ఇంధనంలోకి వ్యర్థాలు మార్చే సాంకేతికత<br>ఇన్సినిరేషన్, గాసిఫికేసన్, పైరాలసిస్ లేదా<br>ఏ యితర సాంకేతికత(వివరాలు ఇవ్వండి) అయినా | ప్రాసెస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయిన వస్తువుల పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడిక అయిన మిగులు వ్యర్ధ పరిమాణం |
| | కోప్రాసిసింగ్ | ప్రాసిస్ చేసిన ముడిసరుకు ప్రమాణం |
| | సిమెంట్‌ప్లాంట్‌కి సప్లయ్ అయిన దహనశీల వ్యర్థం | |
| | ఘన వ్యర్థాల ఆధారిత పవర్ ప్లాంట్లకు సప్లయ్<br>అయిన దహనశీల వ్యర్థాలు | |
| | ఇతరములు | పరిమాణం |
| | ఘనవ్యర్థాలు తొలగించే వసతులు | |
| | స్థానిక సంస్థలకు అందుబాటులోని పారిశుద్య నేలపూడిక<br>డంప్‌సైట్ స్థలాల సంఖ్య | |
| | స్థానిక సంస్థలకు అందుబాటులోని నేలపూడిక<br>డంప్‌సైట్ స్థలాల సంఖ్య | |
| | వ్యర్థాల తొలటగించేందుకు అటువంటి స్థలాల వైశాల్యం | |
| | ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఘనపదార్థవ్యర్థాల్ని తొలగించే<br>ప్రాంతం వైశాల్యం | |
| | నగరం/పట్టణానికి డంప్‌సైట్,నేలపూడిక వసతి ఉన్న దూరం | కి.మీలు |
| | ఆవాసానికి ఎంతదూరంలో ఉన్నది | కి.మీలు. |
| | నీటివసతికి ఎంత దూరంలో ఉన్నది | కి.మీలు |
| | జాతీయహైవే/రాష్ట్ర హైవేకి ఎంత దూరంలో ఉన్నది | కి.మీలు. |
| | విమానాశ్రయానికి ఎంత దూరం | కి.మీలు. |

| | | |
|---|---|---|
| | మత లేదా చారిత్రక స్థలాలనుంచీ ఎంత దూరం | కి.మీలు. |
| | వరదతాకిడి ప్రాంతాలలో ఉన్నదా | అవును/కాదు |
| | భూకంపాలకు ఆవశ్యకత ఉన్న ప్రాంతంలో ఉన్నదా | అవును/ కాదు |
| | ప్రతీరోజు ల్యాండ్‌ఫిల్ అవుతున్న వ్యర్థాల పరిమాణం | టిపిడి |
| | స్థలంలో లైటింగ్ వసతి ఉన్నదా | ఉన్నది/లేదు |
| | బరువు చూసే వే బ్రిడ్జ్ ఇతర పరికరాలు ఉన్నాయా | ఉన్నది/ లేదు |
| | ల్యాండ్‌ఫిల్ వద్ద ఉపయోగించే వాహనాలు పరికరాల వివరాలు | బుల్‌డోజర్,కంపాక్టర్స్ మొ॥ |
| | ల్యాండ్‌ఫిల్ స్థలాల్లో మనుషుల్ని నియోడిస్తూన్నారా ? | అవును/ లేదు (అవునయితే వివరాలు) |
| | రోజూ డంప్ స్థలాలు మూతవేయబడుతున్నాయా | అవును/లేదు |
| | లేకుంటే, నేలపూడిక వద్ద వేస్తున్న వ్యర్థాలు మూసివేసే ఫ్రీక్వెన్సీ | |
| | మూతవేయడానికి ఉపయోగించే మెటీరియల్ | |
| | మూతవేయడానికి తగిన మెటీరియల్ లభ్యమవుతున్నదా | అవును/ లేదు |
| | గ్యాస్ విడుదలకి కల్పించిన ఏర్పాట్లు | అవును/లేదు(అవునయితే సాంకేతిక వివరాలు) |
| | మలిన ద్రావణాల సేకరణ ఏర్పాట్లు | అవును/లేదు (అవునయితే సాంకేతిక వివరాలు జతచేయండి |
| 10. | నగరంలో భారీవ్యర్థాల యాజమాన్యం మెరుగుపరిచే కార్యాచరణ ప్రణాళిక ఉన్నదా | ఉన్నదీ/లేదు(ఉన్నదయితే కార్యారరణ ప్రణాళిక వివరాలు జతపరచండి. |
| 11. | క్రిందివాటికి చేపట్టిన ప్రత్యేక ఏర్పాట్లు<br><br>డెయిరీకి చెందిన చర్యలు :<br><br>జంతుబలిశాలల వ్యర్థాలు<br>సిఅండ్ డి వ్యర్థాలు (నిర్మాణాల శిథిలాలు) | ప్రతిపాదనపై వివరాలు జతచేయండి<br><br>తీసుకున్న చర్యలు<br><br>అవును/ కాదు<br>అవును/ లేదు. |
| 12. | మూసేసిన తర్వాత వివరాలు | ప్రణాళిక జతచేయాలి. |
| 13. | ఎన్ని మురికివాడలను గుర్తించారు. వీటిలో భారీ వ్యర్థాల యాజమాన్య వసతులు ఉన్నాయా | అవును/లేదు<br>(అవునయితే వివరాలు జతచేయండి). |
| 14. | ప్రాసిసింగ్ మరియు పారేసిన వ్యర్థాల రవాణా, నిల్వ రెండవశ్రేణి నిల్వ, వీధులు చిమ్మడం ద్వారానూసేకరించిన వ్యర్థాల సేకరణకు వినియోగించిన కార్మికుల వివరాలు | |
| 15. | ఈ నిబంధనలను అనుసరించడంలో స్థానిక సంస్థలు ఎదుర్కొన్న | |

| | | |
|---|---|---|
| | ఇబ్బందులు క్లుప్తంగా వివరించండి | |
| 16. | ఘనపదార్ధవ్యర్థాల విషయంలో సమస్యల పరిష్కారానికి అనుసరించిన కొత్త ఆలోచన, యితర స్థానికసంస్థలు కూడా అనుకరించేది ఉంటే, క్లుప్తంగా వివరించండి. | |

తేదీ : నిర్వాహకుని సంతకం

స్థలం :

## ఫారమ్ - 4

**(నిబంధన15(జడ్ఎ), 24(2) చూడండి)**

**స్థానిక సంస్థ అందజేయవలసిన ఘనపదార్ధవ్యర్థాల యాజమాన్య వార్షిక నివేదిక నమూనా**

| | | |
|---|---|---|
| | కాలెండర్ సంవత్సరం | నివేదిక అందజేసిన తేదీ: |
| | | |

| | | |
|---|---|---|
| 1. | నగరం/పట్టణం మరియు రాష్ట్రం పేరు : | |
| 2. | జనాభా | |
| 3. | చ.కి మీలలో వైశాల్యం | |
| 4. | స్థానిక సంస్థ పేరు, చిరునామా<br>టెలిఫోన్ నెం.<br>ఫ్యాక్స్ నెం.<br>ఇ-మెయిల్: | |
| 5 | ఘనపదార్థ వ్యర్థాలు చేపడుతున్న ఇన్‌ఛార్జ్ అధికారి పేరు :<br>టెలిఫోన్ నెం:<br>ఫ్యాక్స్ నెం:<br>ఇ-మెయిల్ : | |
| 6. | నగరం/పట్టణంలో నివాసాల సంఖ్య<br>నగరంలో నివాసేతర ప్రాంగణాల సంఖ్య<br>నగరం/పట్టణంలో ఎన్నికలు/పాలనావార్డుల సంఖ్య | |
| 7. | ఘనపదార్ధవ్యర్థాల(భారీవ్యర్థాలు) పరిమాణం | |
| | స్థానిక సంస్థల్లో రోజుకి మెట్రిక్ టన్నుల్లో ఉత్పన్నమయ్యే ఘనపదార్ధవ్యర్థాల పరిమాణం అంచనా | టన్స్ పర్ డే (టిపిడి) |
| | రోజుకి సేకరిస్తున్న ఘనపదార్ధవ్యర్థాల పరిమాణం | టిపిడి |
| | రోజుకు తలసరిన సేకరించే వ్యర్థాలు | గ్రా/రోజుకి |
| | ప్రాసెస్ అయ్యే వ్యర్థాల పరిమాణం | టిపిడి |
| | డంప్‌స్థలాలు/ల్యాండ్‌ఫిల్ వద్ద వేయబడుతున్న ఘనపదార్ధవ్యర్థాల పరిమాణం | టిపిడి |

| | | |
|---|---|---|
| 8. | ఘనపదార్థవ్యర్థాల యాజమాన్య సర్వీస్‌ల స్థితి | |
| | సోర్స్‌వద్ద వేరుచేయడం మరియు నిల్వచేసే వ్యర్థాలు | |
| | గృహ/వాణిజ్య/సంస్థల చెత్తబుట్టలసోర్స్‌లో భారీవ్యర్థాలు<br>నిల్వచేయబడుతున్నదా. అవును అయితే,<br>వ్యర్థాలను సోర్స్‌వద్ద–అనగా ఇంటి చెత్తబుట్ట అలవాటున్న గృహాల %:<br>వ్యర్థాలను సోర్స్ వద్ద చెత్తనిల్వలోనే చెత్తవేసే అలవాటున్న :<br>గృహేతర ప్రాంగణాల % (వాణిజ్య/ సంస్థలవద్ద చెత్తబుట్టల్లో)<br>రోడ్లమీదకి చెత్తను వేస్తున్న గృహాల % :<br>రోడ్లమీదకి చెత్త వేస్తున్న గృహేతర ప్రాంగణాల %<br>ఘనపదార్థవ్యర్థాలను విడివిడిగా సోర్స్‌వద్దనే :<br>నిల్వచేస్తున్నారా అవునయితే<br>సోర్స్‌వద్దనే చెత్తను విడివిడిగా నిల్వచేస్తున్న ప్రాంగణాల % : | అవును/లేదు<br><br>%<br><br>%<br><br>%<br><br>అవును/ లేదు<br>% |
| | ఇంటింటికీ సేకరిస్తున్న ఘనపదార్థవ్యర్థాలు | |
| | ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుందా,ఆ వార్డుల సంఖ్య : | అవును/ లేదు (సంఖ్య) |
| | గృహాల సంఖ్య : | |
| | వాణిజ్యసంస్థలు/హటళ్లు/రెస్టారెంట్లు/విద్యాసంస్థలు/<br>కార్యాలయాల్లో సహా సేకరించే నివాసేతర ప్రాంగణాల సంఖ్య<br>వీటి ద్వారా ఇంటింటికి తిరిగి సేకరించడం చేపట్టిన నివాస,<br>నివాసేతర ప్రాంగణాల % : | |
| | మోటారు వాహనాలు | % |
| | కంటైనర్‌తో ఉన్న త్రిచక్రవాహనాలు/లాగేబండ్లు | % |
| | ఇతర మార్గాలు | % |
| | అలాగాకుంటే, అనుసరించిన ప్రాథమిక<br>సేకరణ పద్ధతి | |
| | వీధులు చిమ్మడం | |
| | నగరంలో శుభ్రంచేయవలసిన రోడ్లు, వీధులు, సందుల పొడవు | కి.మీ. |
| | వీధులు చిమ్మే ఫ్రీక్వెన్సీ మరియు కవర్ అయిన జనాభా | ఫ్రీక్వెన్సీ \| రోజు \| రోజు మార్చి రోజు \| వారానికి రెండు సార్లు \| అపుడపుడు<br>కవర్ చేసిన జనాభా% |
| | ఉపయోగించిన వస్తువులు :<br>మనుష్యులతో చిమ్మించడం :<br>యంత్రాలతో చిమ్మించడం : | %<br>%<br>% |
| | కార్మికులు పొడుగుకర్రచీపుర్లు ఉపయోగిస్తున్నారా | అవును/లేదు |
| | కార్మికుడికి త్రిచక్రవాహనం/బండి ఇస్తున్నారా | అవును/లేదు |
| | వాహనం/బండి కంటేనర్లతో కూడినవేనా | అవును/లేదు |
| | సేకరణ వస్తువులు సేకరణ/చెత్త నిల్వ కంటేనర్ల | అవును/ లేదు |
| | | |

| | | | |
|---|---|---|---|
| | ఉపయోగానికి వీలుగా ఉన్నాయా | | |
| | రెండవశ్రేణి ఘనపదార్థవ్యర్థాల నిల్వ వసతులు | | |
| | నగరం/పట్టణంలో వ్యర్థాల నిల్వడిపోల సంఖ్య<br>బహిరంగ వ్యర్థాల నిల్వ స్థలాలు<br>మేసనరీ చెత్త డబ్బాలు<br>సిమెంటు, కాంక్రీటు సిలిండర్ డబ్బాలు<br>ధలావో/కలర్ చేసిన గదులు/ స్థలం<br>కవర్‌చేసిన మెటల్/ప్లాస్టిక్ కంటేనర్లు<br>1-2 ఘ.మీ. వరకూ డబ్బాలు<br>2-5 ఘ.మీ. డబ్బాలు<br>5 ఘ.మీ. మించిన డబ్బాలు<br>డబ్బాలు లేని నగరం | సంఖ్య : కెపాసిటీ - ఘ.మీ.లో | |
| | డబ్బాలు/ జనాభా నిష్పత్తి | | |
| | వార్డులవారీ వ్యర్థాల నిల్వల డిపోల వివరాలు(జతచేయాలి):<br>వార్డు సంఖ్య:<br>ప్రాంతం :<br>జనాభా :<br>ఉన్న చెత్తబుట్టల సంఖ్య :<br>చెత్తబుట్టలు ఉన్న మొత్తం ఘన పరిమాణం : | | |
| | వ్యర్థాల నిల్వ వసతులలోనిల్వ సామర్థ్యం క్యూబిక్ మీటర్లలో | | |
| | వ్యర్థాల నిల్వల డిపోల్లో వాస్తవంగా రోజూ | | |
| | నిల్వచేసే మొత్తం వ్యర్థాలు | | |
| | డిపోల నుంచి వ్యర్థాల సేకరణ | కాలవ్యవధి | డబ్బాల సంఖ్య |
| | సమయం నిడివి యివ్వండి<br>ఖాళీ చేసిన చెత్తబుట్టల సంఖ్య : | | |
| | | రోజూ | |
| | | రోజు మార్చి రోజు | |
| | | వారానికి రెండుసార్లు | |
| | | వారానికి ఒకసారి | |
| | | అపుడప్పుడు | |
| | ఆకుపచ్చ, నీలం, నలుపు డబ్బాల్లో వ్యర్థాల్ని<br>విడివిడిగా నిల్వచేసే వసతి డిపోల వద్ద ఉన్నదా | అవును/ లేదు<br>(అవునయితే వివరాలు జతచేయండి)<br>ఆకపచ్చ డబ్బాల సంఖ్య:<br>నీలం డబ్బాల సంఖ్య:<br>నల్లడబ్బాల సంఖ్య: | |
| | వ్యర్థాలనిల్వల డిపోల నుంచీ వ్యర్థాల్ని ఎత్తివేయడం,<br>మనుషులు చేస్తున్నారా, యంత్రాలతోనా. శాతం తెలపండి<br>(%) మనుషులతో ఎత్తివేయిస్తున్న భారీవ్యర్థాల : | % | |

| | | |
|---|---|---|
| | (%)యంత్రాలతో ఎత్తివేస్తున్న వ్యర్థాల : | % |
| | యంత్రాలతో అయితే ఉపయోగిస్తున్న విధానం తెలియజేయండి | ఫ్రంట్ఎండ్లోడర్లు/ టాప్ లోడర్లు |
| | ఘనపదార్థవ్యర్థాల్ని ఇంటింటినుంచీ తెచ్చి నేరుగా ట్రీట్మెంట్ప్లాంట్కి వేరుచేసి చేర్చుతున్నారా | అవును/ కాదు (అవునయితే తెలియజేయండి) |
| | రోజూ వ్యర్థాల రవాణాకి ఎటువంటి, ఎన్ని వాహనాలు ఉపయోగిస్తున్నారు | సంఖ్య ట్రిప్పులు రవాణా అయిన వ్యర్థాలు |
| | జంతువుల బండి<br>ట్రాక్టర్లు<br>టిప్పింగ్కాని ట్రక్కు<br>డంప్లో వేసేవి<br>వ్యర్థాలసేకరించేవారు<br>కంపాక్టర్లు<br>యితరులు<br>జెసిబి/లోడర్ | |
| | వ్యర్థాల రవాణా ఫ్రీక్వెన్సీ | ఫ్రీక్వెన్సీ (%)రవాణా అయిన వ్యర్థాల<br>రోజు<br>రోజుమార్చి రోజు<br>వారానికి రెండుసార్లు<br>వారానికి ఒకసారి<br>అప్పుడప్పుడు |
| | ప్రతిరోజూ రవాణా అవుతున్న వ్యర్థాల పరిమాణం | /టిపిడి |
| . | ప్రతిరోజు రవాణా అవుతోన్న వ్యర్థాల % | % |
| | ఉపయోగించిన వ్యర్థాల ట్రీట్మెంట్ సాంకేతికత | |
| | ఘనపదార్థవ్యర్థాల ప్రాసెస్ అవుతున్నదా | అవును/లేదు |
| | అవునయితే, రోజూ ప్రాసెస్ అవుతున్న వ్యర్థాల పరిమాణం | /టిపిడి |
| | ట్రీట్మెంట్ స్థానిక సంస్థలుచేస్తున్నాయా లేక ఏజెన్సీల ద్వారా చేయిస్తున్నారా | |
| | వ్యర్థాల ప్రాసిసింగ్కి స్థానిక సంస్థలకు అందుబాటులోని భూమి(లు) (హెక్టార్లలో) | |
| | వర్థాల ప్రాసిసింగ్కి ప్రస్తుతం ఉపయోగిస్తున్న భూమి | |
| | నడుస్తున్న ప్రాసెసింగ్ వసతులు | |
| | నిర్మాణంలోని వ్యర్థాల ప్రాసిసింగ్ వసతులు | |
| | ప్రాసెసింగ్ కేంద్రాలు పట్టణం నుంచివున్న దూరం | |
| | అనుసరిస్తున్న సాంకేతికత వివరాలు | |

| | | |
|---|---|---|
| | కంపోస్టింగ్ | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయే వస్తువు పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడికలో మిగిలిన వ్యర్థాల పరిమాణం |
| | వెర్మికంపోస్టింగ్ | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయే వస్తువు పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడికలో మిగిలిన వ్యర్థాల పరిమాణం |
| | బయో మిథనేషన్ | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయే వస్తువు పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడికలో మిగిలిన వ్యర్థాల పరిమాణం |
| | మిగులు నుంచి తీసిన ఇంధనం | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయే వస్తువు పరిమాణం<br>అమ్మిన పరిమాణం<br>నేలపూడికలో మిగిలిన వ్యర్థాల పరిమాణం |
| | వ్యర్థాల నుంచి ఇంధనం ఉత్పత్తి చేసే ఇన్సినిరేషన్, గ్యాసిఫికేషన్, పైరోలిసిస్, లేదా యితర సాంకేతికత (వివరాలు ఇవ్వండి) | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం<br>చివరగా ఉత్పత్తయే వస్తువు పరిమాణం<br>నేలపూడికలో మిగిలిన వ్యర్థాల అమ్మిన పరిమాణం : |
| | కో ప్రాసిసింగ్ | ప్రాసిస్ చేసిన ముడిసరుకు పరిమాణం |
| | సిమెంట్‌ప్లాంట్‌కు సరఫరా చేసిన ధహనశీల వ్యర్థం | |
| | భారీవ్యర్థాల ఆధారిత పవర్‌ప్లాంట్‌కు సప్లయి చేసిన కంబషబుల్ వ్యర్థం | |
| | ఇతరములు | పరిమాణం |
| | ఘనపదార్థ వ్యర్థాల తొలగించే వసతులు | |
| | స్థానికసంస్థల వద్ద ఉన్న డంప్‌సైట్స్ సంఖ్య | |
| | స్థానికసంస్థల వద్ద ఉన్న పారిశుద్ధ్య నేలపూడిక స్థలాల సంఖ్య | |
| | వ్యర్థాల తొలగించేందుకు ప్రాంతంలో ఉన్న అటువంటి డంప్‌సైట్స్ వైశాల్యం | |
| | వ్యర్థాల తొలగింపునకు ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న భూమి వైశాల్యం | |
| | నగరం/పట్టణం నుంచి డంప్‌సైట్స్ ఉన్న దూరం | కి.మీ. |
| | దగ్గరలోని ఆవాసానికి ఉన్న దూరం | కి.మీ. |

| | | |
|---|---|---|
| | నీటి వసతికి ఉన్న దూరం | కి.మీ |
| | రాష్ట్ర/జాతీయరహదారికి ఉన్న దూరం | కి.మీ. |
| | విమానాశ్రయానికి ఉన్న దూరం | కి.మీ. |
| | ప్రధాన మత ప్రాంతాలు లేదా చారిత్రాత్మక ప్రాంతాలకు ఉన్న దూరం | కి.మీ. |
| | వరదలకు అవకాశ ప్రాంతంలో ఉన్నదా | అవును/ లేదు |
| | భూకంపాలకు అవకాశ ప్రాంతంలో ఉన్నదా | అవును/ లేదు |
| | రోజూ నేలపూడిక అవుతున్న వ్యర్థాల పరిమాణం | టిపిడి |
| | నేలపూడిక స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నదా | ఉన్నది/ లేదు |
| | స్థలంలో లైటింగ్ వసతి ఉన్నదా | ఉన్నది/ లేదు |
| | వేయింగ్ బ్రిడ్జ్ అందుబాటులో ఉన్నదా | ఉన్నది/ లేదు |
| | నేలపూడిక వద్ద ఉపయోగించిన వాహనాలు (వివరాలివ్వండి) | బుల్డోజర్, కంపాక్టర్లు మొ॥ అందుబాటులో ఉన్నాయి. |
| | నేలపూడిక స్థలం వద్దకు కార్మికులు తేబడ్డారా | అవును/ కాదు<br>(అవునయితే వివరాలు జతచేయండి) |
| | మూతవేయడం రోజూవారీ జరుగుతున్నదా | అవును/ లేదు |
| | కాకుంటే, నేలపూడిక స్థలంలో వేసిన వ్యర్థాల కవరింగ్ ఫ్రీక్వెన్సీ | |
| | మూతకు ఉపయోగిస్తున్న పరికరం | |
| | మూతకి తగిన పరికరం అందుబాటులో ఉన్నదా | ఉన్నది/ లేదు |
| | గ్యాస్ వెంటింగ్ ఏర్పాట్లు కల్పించారా | ఉన్నది/లేదు(కల్పించితే, సాంకేతిక వివరాలివ్వండి) |
| | మలినద్రావణాల సేకరణ ఏర్పాటు వుందా ? | |
| 9. | నగరంలో భారీవ్యర్థాల యాజమాన్యంపనులు మెరుగు పరిచేందుకు కార్యాచరణప్రణాళిక సిద్దపరిచారా | అవును/లేదు<br>(అవునయితే, ప్రణాళిక వివరాలివ్వండి) |
| 10. | వీటికి ప్రత్యేకించిన ఏర్పాట్లు :<br>డెయిరీ సంబంధిత చర్యలు :<br>స్లాటర్‌హౌస్ (కబేళా) వ్యర్థాలు :<br>సి, డి వ్యర్థాలు(నిర్మాణ శిథిలాలు) : | తీసుకున్న చర్యలపై వివరాలు జతచేయండి<br>అవును/ కాదు<br>అవును/ కాదు<br>అవును/కాదు |
| 11. | మూసివేతకు తర్వాత ప్రణాళిక | ప్రణాలికను జతచేయండి |
| 12. | మురికివాడలను ఎన్ని గుర్తించారు వాటిలో ఘన పదార్థవ్యర్థాల యాజమాన్య వసతులు ఉన్నాయా : | అవును/ లేదు<br>(అవునయితే, వివరాలు జతపరచండి) |
| 13. | ఈ వివరాలివ్వండి :<br>వీధులు చిమ్మడం, రెండోశ్రేణి నిల్వలు, రవాణా, ప్రాసెసింగ్ మరియు వ్యర్థాల తొలగింపుతోసహా చెత్తసేకరణకు స్థానికసంస్థలు వాటి కార్మికులను ఉపయోగించాయా? | |

| | | |
|---|---|---|
| 14. | ఈ వివరాలివ్వండి.:<br>వీధులు చిమ్మడం, రెండోశ్రేణి నిల్వలు, రవాణా,<br>ప్రాసిసింగ్ మరియు వ్యర్థాల తొలగింపుతోసహా<br>చెత్తసేకరణకు కాంట్రాక్టర్లు, కన్సెషనర్లు వారి<br>కార్మికులను ఉపయోగించారా. | |
| 15. | ఈ నిబంధనల ఏర్పాట్లు అమలులో స్థానిక సంస్థలు<br>ఎదుర్కొంటున్న యిబ్బందులు | |
| 16. | ఘనపదార్థవ్యర్థాల సంబంధిత సమస్య పరిష్కారానికి<br>యితర స్థానిక సంస్థలూ అనుసరించదగ్గ క్రొత్త ఆలోచన ఏదైనా<br>వివరించండి. | |

తేదీ: సంతకం

స్థలం: మున్సిపల్ కమీషనర్ / సిఇఓ /

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్/ఛీఫ్ ఆఫీసర్

**ఫారమ్ - 5**

**(నిబంధన 24(3) చూడండి)**

**కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డుకు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీ /కమిటీలు అందించే వార్షిక నివేదిక నమూనా**

**భాగం- ఎ**

కేంద్ర కాలుష్యనియంత్రణ బోర్డు ఛైర్మన్ గారికి,
పరివేష్ భవన్, ఈస్ట్ అర్జున్ నగర్,
ఢిల్లీ- 1100 032.

| | | | |
|---|---|---|---|
| 1. | రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం పేరు | : | |
| 2. | రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు పేరు, చిరునామా | : | |
| 3. | ఈ నిబందనక్రింద రాష్ట్రం/కేంద్రపాలితప్రాంతాల్లోని ఘన పదార్థవ్యర్థాల నియంత్రణ చేపడుతున్న స్థానికసంస్థల సంఖ్య | | |
| 4. | అధికారం(ఆథరైజేషన్) కొరకు అందుకున్న దరఖాస్తుల సంఖ్య | | |
| 5. | ఘనపదార్థవ్యర్థాల యాజమాన్యానికి సంబంధించి స్థానిక సంస్థలు | : | అనుబంధం-1 గా జతపర్చండి |
| | చేసిన అభివృద్ధిపై క్లుప్త వివరణ | | |
| 6. | వ్యర్థాల సేకరణ, విడదీయడం,రవాణా, తొలగింపులపై స్థానికసంస్థల అభివృద్ధిపై క్లుప్త వివరణ | : | అనుబంధం-2 గా జతపర్చండి |
| 7. | షెడ్యూల్-2 అమలు విషయం లో స్థానికసంస్థల అభివృద్ధిపై క్లుప్త వివరణ | : | అనుబంధం-3 గా జతపర్చండి |

| | |
|---|---|
| తేదీ:............................... <br> స్థలం :........................... | ఛైర్మన్ లేదా మెంబర్ సెక్రటరీ <br> రాష్ట్ర కాలుష్యనియంత్రణ బోర్డు/ <br> కాలుష్య నియంత్రణ కమిటీ |

**భాగం-బి**

**పట్టణాలు / నగరాలు**

మొత్తం పట్టణాలు / నగరాల సంఖ్య

మొత్తం యుఎల్‌బిల సంఖ్య

క్లాస్1, క్లాస్2, పట్టణాలు / నగరాల సంఖ్య

**ఆథరైజేషన్ స్థాయి (పేర్లు / సంఖ్య)**

అందుకున్న దరఖాస్తుల సంఖ్య

గ్రాంట్ చేసిన ఆథరైజేషన్ల సంఖ్య

పరిశీలనలో ఉన్న ఆథరైజేషన్ల సంఖ్య

**ఘనపదార్థవ్యర్థాల ఉత్పన్న స్థాయి**

రాష్ట్రంలోని ఘనపదార్థవ్యర్థాల ఉత్పన్నత (టిపిడి)

సేకరించినవి

ట్రీట్ చేయబడినది

నేలపూడిక చేయబడినది.

**ఎస్.డబ్ల్యుకి చెందిన షెడ్యూల్1 నిబంధనలు అనుసరిస్తున్నవి**

**(పట్టణాల సంఖ్య/పేర్లు/కెపాసిటీ)**

నగరాలు/పట్టణాల్లో బాగా అమలవుతోంది

ఇంటింటి సేకరణ

విడదీయబడినవి

నిల్వ

మూతతో రవాణా

**ఎస్.డబ్ల్యు (సాలిడ్ వేస్ట్) (పట్టణాలసంఖ్య/పేర్లు/కెపాసిటీ)ల ప్రాసిసింగ్**

ఘనపదార్థవ్యర్థాల ప్రాసిసింగ్ వసతుల స్థాపన :

| వ.సం. | కంపోస్టింగ్ | వెర్మీకంపోస్టింగ్ | బయోగ్యాస్ | ఆర్‌డిఎఫ్/గుళికలుగా మార్చడం |
|---|---|---|---|---|
| | | | | |

నడుస్తున్న ప్రాసెసింగ్ వసతి

| వ.సం. | కంపోస్టింగ్ | వెర్మీకంపోస్టింగ్ | బయోగ్యాస్ | ఆర్‌డిఎఫ్/గుళికలుగా మార్చడం |
|---|---|---|---|---|
| | | | | |

నిర్మాణంలో/ప్రణాళికలోనున్న ప్రాసెసింగ్ వసతి

| వ.సం. | కంపోస్టింగ్ | వెర్మీకంపోస్టింగ్ | బయోగ్యాస్ | ఆర్‌డిఎఫ్/గుళికలుగా మార్చడం |
|---|---|---|---|---|
| | | | | |

**వ్యర్థాలనుండి ఇంధనం ఉత్పాదన చేసే ప్లాంట్లు : (సంఖ్య / పట్టణాల పేర్లు / సామర్థ్యం)**

| వ.సం. | ప్లాంటువున్నప్రదేశం | ఆపరేషన్‌స్థాయి | విద్యుదుత్పత్తి(మె.వా.) | రిమార్కులు |
|---|---|---|---|---|
| | | | | |

**ఘనపదార్థవ్యర్థాల తొలగింపు (పట్టణాలసంఖ్య/పేర్లు/కెపాసిటీ)ల ప్రాసిసింగ్**

గుర్తించిన నేలపూడిక స్థలాలు

కట్టిన నేలపూడిక స్థలాలు

నిర్మాణంలో ఉన్న నేలపూడిక స్థలాలు

ఉపయోగంలోని నేలపూడిక స్థలాలు

పనిచేయని నేలపూడిక స్థలాలు

మూతపెట్టబడిన నేలపూడిక స్థలాలు

**ఘనపదార్థవ్యర్థాల డంప్ స్థలాలు(పట్టణాలసంఖ్య/పేర్లు/కెపాసిటీ)**

ప్రస్తుతం ఉన్న మొత్తం డంప్ స్థలాలు

రిక్లయిన్ చేసిన /మూతపెట్టిన డంప్ స్థలాలు

శానిటరీ ల్యాండ్‌ఫిల్‌గా మార్చిన డంప్ స్థలాలు

**వ్యర్థాల ప్రాసిసింగ్/నేలపూడిక స్థలాలవద్ద పర్యవేక్షణ**

| వ.సం. | వసతి పేరు | ప్రాంతంలోగాలి | భూగర్భజలాలు | లీచెట్ నాణ్యత | కంపోస్ట్‌నాణ్యత | విఓసిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | | | | | | |
| 2. | | | | | | |
| 3. | | | | | | |

**మున్సిపాలిటీలు సిద్ధపరచిన కార్యాచరణ ప్రణాళిక స్థితి**

మున్సిపాలిటీల సంఖ్య :

అందజేసిన కార్యాచరణ ప్రణాళికల సంఖ్య:

**ఫారమ్ – 6**

**(నిబంధన 24 చూడండి)**

ప్రమాదాల నివేదిక

| | | | |
|---|---|---|---|
| 1. | ప్రమాదం జరిగిన తేదీ మరియు సమయం | : | |
| 2. | ప్రమదానికి దారితీసిన పరిస్థితులు | : | |
| 3. | ప్రమాదంవల్ల చేరిన వ్యర్థాలు | : | |
| 4. | ప్రమాదాలవల్ల మనిషి ఆరోగ్యం, పర్యావరణంపై ప్రభావాల అంచనా | : | |
| 5. | చేపట్టిన అత్యవసర చర్యలు | : | |
| 6. | ప్రమాదాల ప్రభావాలను ఉపశమింపజేయడానికి తీసుకున్న చర్యలు | : | |
| 7. | అటువంటి ప్రమాదాలు ఇకముందు జరగకుండా నిలువరించడానికి తీసుకునన్న చర్యలు | : | |

| | |
|---|---|
| తేదీ : | సంతకం .................... |
| స్థలం : | హెూదా......................... |

[F.No.18-3/2004-HSMD]

విశ్వనాథ్ సిన్హా , జాయింట్ సెక్రెటరీ